CIRCULATED IN HYDERABAD, SIDDIPET, SANGAREDDY, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, NIZAMABAD, MAHABOOBNAGAR, KURNOOL, VIJAYAWADA, GUNTUR, RAJAHMUNDRY, VIZAG.



2వ పేజీలో...

## అయోధ్య ఆలయ ప్రారంభోత్సవానికి

# అద్వానీ!

అయోధ్య: అయోధ్య రామయ్య ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి బీజేపీ కీలక నేత ఎల్‌కే అద్వానీ హాజరు కానున్నారా..? అంటే అవుననే అంటున్నాయి విశ్వహిందూ పరిషత్ వర్గాలు. జనవరి 22న ప్రధాని మోదీ సమక్షంలో అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన జరగనున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి బీజేపీ కురువృద్ధుడు, సీనియర్ నేత అద్వానీ హాజరుకానున్నట్లు వీహెచ్‌పీ ఓ ప్రకటనలో తెలిపింది.



2వ పేజీలో...

## సరిహద్దు జిల్లాల్లో..

# కోడిపందాల పందాల జోరు

**అటువైపు నుంచి వచ్చి ఇక్కడ ఏర్పాట్లు లోపాయకారిగా సాగుతున్న ఒప్పందాలు**

ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి : ఏటాజిల్లాలో కోడిపందాల నిర్వహణ ఏటా చాటుమాటుగా సాగుతూనే ఉన్నాయి. పండుగ వాతావరణంలో కోడిపందాలు, పేకాట నిర్వహిస్తుంటారు. ఆంధ్రాలో సంప్రదాయం పేర సాగే ఈ సంస్కృతి తెలంగాణకు పాకగా రానురాను రెండు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో దీనికి పెట్టింది పేరుగా నిలుస్తున్నాయి. ఖమ్మం,భద్రాద్రి జిల్లాల్లో ఆంధ్రాను ఆనుకుని ఉన్న కొన్ని ప్రాంతాల్లో పక్షం రోజుల నుంచి పండుగ ప్రారంభమైతే ఇక్కడ మాత్రం నెలరోజుల ముందు నుంచే ఆరంభమవుతుంది.



## పనులు చేయకుండా ప్రచారం చేస్తే

# బాగుండేది

**కాంగ్రెస్ దుష్ప్రచారం వల్లనే ఓడిపోయాం**
**అయిఆన మూడోవంతు సీట్లను గెల్చుకున్నాం**
**ఓట్ల తేడాకూడా కేవలం 1.85 శాతం మాత్రమే**
**కలసికట్టుగా పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాలి**
**మహబూబాబాద్ సమీక్షలో బిఆర్ఎస్ నేత కెటిఆర్**

2వ పేజీలో...

హైదరాబాద్, : పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే బీఆర్ఎస్ గెలిచేదని బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజల సౌకర్యమే చూసాము కానీ రాజకీయ ప్రయోజనము, రాజకీయ ప్రచారమే గురించి ఏనాడు ఆలోచించలేదని అన్నారు. ప్రజలు కూడా బీఆర్ఎస్ ను పూర్తిగా తిరస్కరించలేదని అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మహబూబాద్ పార్లమెంట్ నియోజకర్గ సన్నాహక సమావేశం లో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అబద్దాల ముందు అభివృద్ధి ఓడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే బీఆర్ఎస్ గెలిచేదని అన్నారు. వందలాది సంక్షేమ కార్యక్రమాలు మన ప్రభుత్వ హయాంలో అమలు చేసినా,ఏనాడు కూడా ప్రజలను లైన్లలో నిలబెట్ట లేదని స్పష్టం చేశారు. .బీఆర్ఎస్‌కి మూడో వంతు సీట్లు 39 వచ్చాయి.




## పటిష్ట సంస్థగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్

# కమిషన్

**నిబద్దత కలిగెన అధికారిని ఛైర్మన్‌గా నియమించే ఛాన్స్**
**రాజకీయాలకు దూరంగా సభ్యుల నియామకం**
**కసరత్తు చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి**

2వ పేజీలో...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : ఉద్యోగాల భర్తీకి ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. ప్రధానంగా టిపిపిఎస్సీన ప్రక్షాళన చేసేందుకు రంగం సిద్దం చేస్తోంది. దీనిని పకడ్బందీ సంస్థగా తయారు చేసి, సమర్థులైన అధికారులను నియమించి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వడం ద్వారా నిరుద్యోగులకు భరోసా కల్పించే ప్రయత్నంలో సిఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. ఇప్పటికే యూపిపిఎస్సీ ఛైర్మన్‌ను కలసి అక్కడ అనుసరిస్తున్న విధానాలను సిఎం తెలుసుకున్నారు. అదే తరహాలో సర్వీస్ కమిషన్‌ను పునరుద్దరించాలని చూస్తున్నారు. రిటైర్ట్ లేదా సర్వీసులో ఉన్న నిబద్ధత కలిగిన ఐఎఎస్ లేదా ఐపిఎస్‌ను ఛైర్మన్‌గా వేసి పరీక్షలు నిర్వహించాలని యోచిస్తున్నారు. సభ్యులను కూడ రాజకీయాలతో సంబంధం లేని వారిని, నిష్ణాతులను, అకడమిక్ అనుభవం ఉన్నవారిని వేసే ఆలోచనలో సిఎం ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో పరీక్ష పేపర్లు లీక్ కావడంతో కమిషన్ అభాసుపాలయ్యింది. ఐఎఎస్ అధికారి ఛైర్మన్‌గా ఉన్నా లాభం లేకుండా పోయింది. పేపర్ల లీకేజీల వ్యవహారంలో నాటి కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దీంతో నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కలేదు. ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం పోరాడుతున్నా పట్టించుకోలేదు. సరికాదా లక్షా 40వేల ఉద్యోగాలను భర్తీ చేశామని బుకాయిస్తూ వచ్చారు. ఎక్కడ, ఎప్పుడు, ఎలా భర్తీ చేశారన్నదానికి సమాధానం లేదు. అందుకే నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దిని ప్రదర్శిస్తోంది. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి ఓకే చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అ తర్వాత ఐదు గ్యారంటీల అమలుకు ముందడుగు వేసింది. ప్రజాపాలన - అభయ హస్తం పేరుతో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఇప్పుడు తాజాగా తెలంగాణలో ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొంది. ఫిబ్రవరి లోనే ఉద్యోగాల నియామకాలు మొదలు పెడుతామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. దీంతో ఉద్యోగ నోటిఫికేషన్ కోసం లక్షలాది విద్యార్థులు ఎదురుచూస్తున్న పరిస్థితి.



## అయోధ్యలో 16నుంచి ప్రతిష్టాపన కార్యక్రమాలు

**12వ తేదీ నుంచి అతిథులకు కానుకలు**

అయోధ్య, : అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయి. 22వ తేదీన ప్రధాని మోదీ ప్రాణప్రతిష్ట చేస్తారు. 11 వేల మంది అతిథులకు రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ స్వయంగా ఆహ్వానించింది. రామ మందిరాన్ని నిర్మించిన కూలీలు కుటుంబ సభ్యులతో హాజరవుతారని ట్రస్ట్ ప్రకటనలో తెలిపింది. అయోధ్యకు వచ్చే అతిథులకు12వ తేదీ శుక్రవారం నుంచి సనాతన్ సేవా న్యాస్ కానుకలను అందజేయనుంది.

2వ పేజీలో...

## జగనన్న తోడు 8వ విడత నిధులు విడుదల

అమరావతి : జగనన్న తోడు పథకం 8 వ విడత నిధులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గురువారం విడుదల చేశారు. నిరు పేద చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారికి వడ్డీ లేని రుణం ఇస్తున్నట్టు సీఎం వెల్లడించారు. ఏటా 10 వేల చొప్పున సున్నా వడ్డీకి రుణాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రుణాలు చెల్లించిన 15.87 లక్షల లబ్దిదారులకు ఇప్పటి వరకు ప్రభుత్వం రూ. 88.33 కోట్ల వడ్డీ చెల్లించిందని తెలిపారు. 16,73,576 మంది లబ్దిదారులకు రూ. 3,373.73 కోట్లు వడ్డీ లేని రుణాలు అందించామని చెప్పారు. ఇవాళ కొత్తగా 86 వేల మందికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు.

# అయోధ్యకు ఉగ్ర బెదిరింపులు

## యూపి ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసిన నిఘావర్గాలు

అయోధ్య, : అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఈ నెల 22వ తేదీన జరగనుండగా అప్పుడే ఉగ్ర బెదిరింపులు మొదలయ్యాయి. దీంతో యూపి ప్రబుత్వం అప్రమత్తం అయ్యింది. వేలాది మంది అతిథులు హాజరు కానున్న నేపథ్యంలో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని నిఘా వర్గాలు అప్రమత్తం చేశాయి. అయోధ్లో ఓ ఉగ్రవాది దాగి ఉన్నారని సమాచారం ఇచ్చాయి. రాజకీయ నేతలు, అధికారులపై దాడి చేసి అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తారని తెలిపాయి. ఇజ్రాయెల్- హమాస్ ఘర్షణలో భారత్ ఇజ్రాయెల్ వైపు నిలబడిన సంగతి తెలిసిందే. భారత ప్రభుత్వ వైఖరి ఉగ్రవాదులు దాడి చేసేందుకు ఉసిగొల్పి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఐబీ హెచ్చరికలతో ఉత్తరప్రదేశ్ అధికారులు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రామ జన్మభూమి ప్రారంభ వేడుకల కోసం విధుల్లో ఉన్న భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. అయోధ్యతోపాటు ఉత్తరప్రదేశ్‌లోని మిగిలిన చోట్ల కూడా దాడులు చేయాలని ఉగ్రవాదులు వ్యూహరచన రచించాయని ఐబీ అధికారులు సమాచారం ఇచ్చారు. అంతర్జాతీయ సమాజంలో భారత్‌ను తక్కువ చేసే ప్రయత్నాల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికే సోషల్ మీడియాలో పలు పోస్టులు సిద్దం చేశారని వెల్లడించారు. ఐబీ హెచ్చరికలతో అయోధ్యలో 1500 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయోధ్యలో యెల్లో జోన్‌లో ఫేస్ రిగక్నిషన్ టెక్నాలజీతో కూడిన 10,715 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు అమర్చారు. వీటిని ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్‌తో అనుసంధా నించారు. సెంట్రల్ కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షిస్తారు. వైమానిక దాడుల నుంచి రక్షణ కోసం యాంటీ డ్రోన్ సిస్టమ్ ఉపయోగిస్తున్నారు. దీనిని ఉత్తరప్రదేశ్ ప్రత్యేక భద్రతా దళం (ఎస్ఎస్ఎఫ్) పర్యవేక్షిస్తుంది.



2వ పేజీలో...

## తీగలగుట్టపల్లి ఆర్వోబీ పనుల తీరుపై..

# ఎంపి బండి ఆగ్రహం

**యాక్షన్ ప్లాన్ ఇవ్వాలని కోరిన సంజయ్**
**లేదంటూ నీళ్లు నమిలిన అధికారులు**

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి : ఆర్ అండ్ బి ఈఈ గారు తీగలగుట్టపల్లి ఆర్వోబీ పనులపై యాక్షన్ ప్లాన్ నివేదిక ఏది? పనులెంతవరకు వచ్చాయి? నిర్ణీత గడువులోగా పనులు పూర్తవుతాయా? పనులు చేస్తున్న కాంట్రాక్టర్ ఎక్కడ? పనుల నాణ్యత గురించి అరా తీశారా?"అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. యాక్షన్ ప్లాన్ నివేదిక లేదని, కాంట్రాక్టర్ రాలేదని నీళ్లు నమిలిన అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "తమాషా చేస్తున్నారా? అధికారుల వద్ద యాక్షన్ ప్లాన్ లేకుంటే ఎట్లా? పనుల్లో యాక్షన్ లేదు.. ఇగ ప్లాన్ ఏం రడీ చేస్తారు? నేను వస్తున్నానని ముందు గానే సమాచారమిచ్చినా కాంట్రాక్టర్ ఎందుకు రాలేదు? కాంట్రాక్టర్ అంత బిజీగా ఉన్నారా?" అని మండిపడ్డారు. ఆర్వోబీ నిర్మాణంలో భూసేకరణ సమస్య ఎదురవుతోందని చెప్పిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "నేను ఎంపీనని మీకు తెలుసా? ఆర్వోబీ ప్రతిపాదనలు ఎప్పుడో రడీ అయ్యాయి? నిధులెప్పుడో మంజూరయ్యాయి? పనులు మొదలై కూడా 4 నెలలు దాటింది? ఎన్నడైనా ఈ సమస్య గురించి నాకు చెప్పారా? ఎందుకు చెప్పలేదు? పనులను పరిశీలించడానికి వస్తే ఈరోజు మీకు భూసేకరణ..

ఇలాంటి వాటన్నింటి సమీక్ష చేసుకుని ముందుకుపోతామన్నారు. ప్రజలు మనకు పదేళ్లు అవకాశం ఇచ్చారు. అధికారంలోకి వస్తాం అని కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా అనుకో లేదు. నోటికి ఏది వస్తే అది హామీలుగా ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించారని కేటీఆర్ అన్నారు. అరు గ్యారెంటీలు అన్నారు. కానీ 420 హామీలిచ్చారు. కాంగ్రెస్ వాళ్ల తప్పుడు ప్రచారం నమ్మి ప్రజలు గొప్పగా పని చేసిన నాయకులను కూడా తిరస్కరించారని అవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు ఇవ్వలేదు అని తప్పుడు ప్రచారం చేశారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అరోపంచారు. తొమ్మిది న్నరేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 6,47,479 రేషన్ కార్డులు ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. అంతేకాదు దేశంలో అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మేము ఏనాడు చెప్పుకోలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు సైతం అత్యధిక వేతనాలు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ మేము చెప్పుకోలేదు, ప్రచారం చేసుకోలేదన్నారు. దేశంలో అందరికన్నా ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగులకు 73శాతం జీతాలు పెంచిన ఏకైక నాయకుడు కేసీఆర్. 29 లక్షల ఫించన్లను 46 లక్షలకు పెంచినా ఏనాడు చెప్పుకోలేదని గుర్తు చేశారు. దేశంలో అందరికన్నా ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వమే కానీ ఇలాంటి అనేక అంశాలను అన్నారు. స్థానిక సంస్థల నుంచి మెదలుకొని, అసెంబ్లీ దాకా బలమైన నాయకత్వం మనకున్నది. బలమైన ప్రతిపక్షం మనది. అన్నిటికి మించి కేసీఆర్ లాంటి గొప్ప నాయకుడు మనకున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికలే మన గెలుపునకు సోపానం కావాలన్నారు. ఎన్నికల ముందు రైతు రుణమాఫీ చేస్తామంటూ రేవంత్ రెడ్డి అనేక మాటలు మాట్లాడారు. రుణం ఉన్నవాళ్లే కాదు, వ్యవసాయ రుణం లేనివాళ్లు కూడా తీసుకోండని సూచించారు. అధికారంలోకి రాగానే వెంటనే రుణమాఫీ చేస్తామన్నారు. ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చే దారిలేకనే అప్పులంటూ, శ్వేతపత్రాలంటూ నాటకాలు అడుతున్నారని మండిపడ్డారు. ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదు. ఇలాంటి పార్టీ సమావేశాలను వరుసగా పెట్టుకుందాం. అనుబంధ సంఘాలను బలోపేతం చేసుకుందామన్నారు. పార్టీకి అన్ని వర్గాలను దగ్గరయ్యేలా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. గిరి జనులకు స్థానిక సంస్థల రిజర్వేషన్ తో పాటు.. పోడు భూముల పట్టాల పంపిణీ, అనేక ఇతర సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో కొనసాగించింది. అయినా గిరిజనులు ఎక్కువ ఉన్న చోట్లకూడా ప్రజలు పూర్తి మద్దతు మనకివ్వలేదన్నారు. ఇలాంటి వాటన్నింటిపై అత్మవిమర్శ చేసుకుని ముందుకుపోదామని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

ళ్లు గుల్ల చేసుకొంటున్నారు. కోడిపందాల నిర్వహణలో ఏటా కోట్ల రూపాయాలు చేతులు మారుతుంటాయి. కేవలం అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లోని సరిహద్దు ప్రాంతాల్లో జరిగే పందాల్లో పెద్ద ఎత్తున పందాలు కాస్తుంటారు. కోడిపందాల నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు ముమ్మరం అయ్యాయి. పోలీసుల అనుమతులు లేకున్నా పందాలు జరిపేందుకు సిద్ధమయ్యారు. ఎవరికి వారు చాటుమాటు ఏర్పాట్లు చేసుకుంటూనే ఉన్నారు. ఏటా పోలీసులు దాడులు చేస్తున్నా పందెం రాయుళ్లు మాత్రం అగడం లేదు. ఇప్పటికే పల్లెల్లో అడపాదడపా చిన్న పందాలు చాటుమాటుగా వేస్తుంటే పండుగ మూడు రోజులపాటు భారీస్థాయిలో వీటిని నిర్వహించేందుకు సమాయత్తం అవుతున్నారు. జిల్లా దాటగానే కనీసం 100 మీటర్ల దూరంలోపులోనే పందాలు వేస్తుంటారు. ఇలాంటివి అశ్వారావుపేట మండలానికి సరిహద్దున ఉన్న రాచన్నగూడెం, తాటాకులగూడెం, మేడేపల్లి, కుక్కునూరు, దమ్మపేట సరిహద్దున సీతానగరం, రాఘవాపురం, సత్తుపల్లి సరిహద్దు చింతపల్లి, భద్రాచలం సమీపంలోని తూర్పుగోదావరి జిల్లాలోని వీఆర్‌పురం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఎక్కువగా కోడిపందాల అట సాగుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేట మండలంలోని గాండ్లగూడెం, కొండతోగు, జమ్మిగూడెం, గుమ్మడివల్లి, మల్లాయిగూడెం, ఆసుపాక, తిరుమలకుంట, దురదపాడు, సున్నంబట్టి, మామిళ్లవారిగూడెంలలో ఏటా ఇవన్నీ షరా మామూలే. దమ్మపేట మండలంలోని నాగుపల్లి, వడ్లగూడెం, మల్కారం, మొండివర్రె, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో అన్నపురెడ్డి, రాజాపురం, ఎర్రగుంట, గుంపెన. ములకలపల్లి మండంలంలో తిమ్మంపేట, వెంకటాపురం, జగన్నాథపురం, పూసుగూడెం. దుమ్ముగూడెం మండలంలోని ఉప్పుసాక, నర్సాపురం, పాల్వంచ ప్రాంతంలోని మామిళ్లగూడెం, దంతెలబోరు, నగరం, ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి మండలంలోని మేడిశెట్టివారిపాలెం, పెనుబల్లి సరిహద్దులోని తిరువూరు, ఖమ్మం సమీపంలో పలు గ్రామాల్లో కోడిపందాలు ముమ్మరంగా సాగుతాయి. ఇవన్నీ అటవీ గ్రామాలు కావడంతో గుట్టుగా సాగుతూనే ఉంటాయి. దీంతో ఈయేడు కూడా పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు.

# తీగలగుట్టపల్లి ఆర్వోబీ పనుల తీరుపై ఎంపి బండి ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి...

సమస్య గుర్తుకొచ్చిందా? ఏమనుకుంటున్నారు?"అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భూసేకరణ సమస్య సాకుతో పనులను సాగదీస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, నిర్ణీత వ్యవధిలోనే ఆర్వోబీ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిందేనని స్పష్టం చేశారు. అంతకుముందు బండి సంజయ్ కరీంనగర్ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. ఉన్నతాధికారులతో కలిసి రైల్వే స్టేషన్ లో కొనసాగుతున్న అధునీకరణ పనులను పరిశీలించారు. పనుల తీరుపై అరా తీశారు. శరవేగంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్న అధికారులు మార్చి రెండో వారానికల్లా పనులు పూర్తవుతాయని, నెలాఖరు నాటికి ప్రజలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు అధునీకరణ పనులు పూర్తయ్యాక లోడింగ్ పాయింట్ ను వేరే చోటుకు మారుస్తామని అధికారులు చెబుతున్నారని, దీనివల్ల తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని బండి సంజయ్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన బండి సంజయ్ లోడింగ్ పాయింట్ ను అక్కడే ఉంచాలని స్పష్టం చేశారు. అధునీకరణ పనులవల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కలిగేలా ఉండాలే తప్ప కొత్త సమస్యలు సృష్టించొద్దని కోరారు. ఏ సమస్య వచ్చినా అధికారులు తన దృష్టికి తీసుకురావాలని, రైల్వే శాఖ మంత్రి, దక్షిణ మధ్య రైల్వే జీఎంతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు? తీగలగుట్టపల్లిలో రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్వోబీ) లేకపోవడంవల్ల ప్రజలు ఏళ్ల తరబడి ఇబ్బంది పడ్డారు. ఆర్వోబీ నిర్మాణం విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ మాత్రం సహకరించలేదు. నిధుల మంజూరులోనూ జాప్యం చేసింది. కేంద్రం నిధులు విడుదల చేసినా రాష్ట్రం వాటా ఇవ్వకుండా సతాయించారు. చివరకు సేతు బంధన్ పథకం కింద 100 శాతం నిధులను (రూ.154 కోట్లు) కేంద్రమే మంజూరు చేసింది. భూసేకరణ బాధ్యత మాత్రం రాష్ట్ర ప్రభుత్వానిదే. అయినా ఇప్పటి వరకు భూసేకరణ చేయకుండా జాప్యం చేస్తున్నారు. ఇన్నాళ్లు మాట్లాడకుండా ఇప్పుడు భూసేకరణ సమస్య ఉందని అధికారులు చెబుతున్నారు. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా సహకరించాలని కోరుతున్నా. పనులు జరుగుతున్న సమయంలో రోడ్డు కంకర తేలి, దుమ్ము, ధూళి వెలువడటంవల్ల ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయాలి. దుమ్ము, ధూళి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు వాటర్ క్యూరింగ్ చేయాలి. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ఏడాదిలోపు ఆర్వోబీ పనులను పూర్తి చేయాల్సిందే. పనులు సరిగా చేయకపోతే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోండి. ఈ పనులకు పూర్తి జవాబుదారీ అధికారులదేననే విషయాన్ని గుర్తుంచుకుని పని చేయాలని అన్నారు.

# కాంగ్రెస్‌లో అప్పుడే కుమ్ములాటు



హైదరాబాద్,: కాంగ్రెస్ పార్టీలో అప్పుడే కుమ్ములాటలు మొదలయ్యాయని మాజీమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తానే రెండో స్థానం అంటున్నాడు. 2028లో బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తెలంగాణ భవన్‌లో అయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సీఎం పదవి రాలేదని అయన భార్య వాపోతున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా మారిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ 420 హామీలు నెరవేర్చే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్‌లో కేటీఆర్, హరీశ్ రావు కృష్ణార్జునులని స్పష్టం చేశారు. కార్యకర్తలకు అగ్ర నాయకత్వం అందుబాటులో ఉండాలని అయన తెలిపారు. దళితబంధు పథకాన్ని అపటం సరికాదని హితవు పలికారు. ఇప్పటికైనా లబ్దిదారులకు పథకాన్ని వర్తింపజేయాలని అయన సూచించారు.

హామీలు నెరవేర్చే పరిస్థితి ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదిలావుంటే తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పాటైన టిఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి) పార్టీ పేరును మార్చడంపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారిన తెలుస్తోంది. బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీ పేరును తిరిగి టిఆర్ఎస్ మార్చాలని సూచించారని అంటున్నారు. పార్టీ అంతర్గత సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. కార్యకర్తలంతా అందుబాటులో ఉండి పార్టీని బలోపేతం చేసి పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని అయన పిలుపునిచ్చారు. తెలంగాణ ఎన్నికలకు ముందు, కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి అడుగు పెట్టాలనే నేపథ్యంలో జాతీయ ఫ్రంట్‌లో మరింత అకర్షణను కలిగి ఉండటానికి టిఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి) పార్టీకి బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) అని పేరు పెట్టారు. కానీ యాదృచ్ఛికంగా, జాతీయ రాజకీయాలు

## *హామీలు నెరవేర్చే పరిస్థితి లేదు: కడియం బిఆర్ఎస్‌ను టిఆర్ఎస్‌గా మార్చాల్సిందేనా?*

కలలు కన్న పార్టీ తెలంగాణలోనే అధికారాన్ని కోల్పోయింది. ఇప్పుడు అ పార్టీని టీఆర్ఎస్‌గా మార్చాలని బీఆర్ఎస్ నుంచి అంతర్గతంగా కలకలం రేగుతోంది. వచ్చే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిఆర్ఎస్ క్యాడర్ స్థానిక నాయకత్వాలతో వరస సమావేశాలు నిర్వహిస్తోంది. సమావేశానికి అధ్యక్షత వహించిన బిఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభిప్రాయాన్ని సేకరించి పార్టీ ఉన్నతాధికారులకు తెలియజేశారు. బిఆర్ఎస్‌ను తిరిగి టిఆర్ఎస్‌లోకి మార్చాలనే డిమాండ్ పెరుగుతోందని కడియం హైకమాండ్‌కు తెలిపినట్లు సమాచారం. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని కూడా చెప్పాడు. తెలంగాణ రాష్ట్ర సమితి స్థానికంగా పాతుకుపోయిందని కడియం మీడియాతో పేర్కొన్నారు.

## దళితబంధు కోసం కొందరి ఆందోళన

నిజామాబాద్, : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెలరోజుల్లోనే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నదిని బిఆర్ఎస్ విమర్శిస్తోంది. ఈ క్రమంలో కొందరు దళితబంధు కోసం అంటూ దర్నాకు దిగారు. గత ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. అ దళితుల అభ్యున్నతి కోసం తీసుకొచ్చిన పథకాన్ని రద్దు చేయొద్దని డిమాండ్ చేశారు. గతంలో మంజూరైన యూనిట్లకు పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ పథకం ద్వారా ఎంతోమంది దళితులు అర్థికంగా బాగుపడ్డారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దళితబంధు పథకం అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో దళిత సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయని అంటున్నారు. అయితే ఇదంతా బిఆర్ఎస్ ప్రోద్బలంతో జరిగిందని స్థానికులు విమర్శిస్తున్నారు.

## అసెంబ్లీలో ఒకే ఒక్కడు పుస్తక ఆవిష్కరణ.



హైదరాబాద్ యదార్థవాద్ ప్రతినిధి: దేశంలో కమ్యూనిస్టుల అవసరం చాలా ఉన్నదని బిజెపి మినహా అందరూ భావిస్తున్నారన్నారని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) జాతీయ అధ్యక్షుడు ప్రజాపక్షం సంపాదకులు కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కూనంనేని సాంబశివరావు ఒక మంచి సాంబశివరావు మంచి ఎడిటర్ అని మంచి కమ్యూనికేటర్ అని అన్నారు. ప్రజలతోనే జీవించాలని కలివిడిగా ఉండాలన్న భావన ఒక్కో వ్యక్తికి ఒక రకంగా ఉంటుందని కూనంనేని సాంబశివరావులో ఎక్కువగా ఉంటుందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుపై సీనియర్ జర్నలిస్టు షేక్ హసీన రచించిన “అసెంబ్లీలో ఒకే ఒక్కడు” పుస్తకావిష్కరణ సభ హైదరాబాద్ మగ్ధూం భవన్ గురువారం జరిగింది. సిపిఐ మాల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య సభాధ్యక్షతన జరిగిన సభలో పుస్తకాన్ని కె.శ్రీనివాస్ రెడ్డి అవిష్కరించారు. ఈ సభకు సిపిఐ కార్యదర్శి శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి సిఆర్ ఫౌండేషన్ మహిళా సంక్షేమ కేంద్రం డైరక్టర్ డి.కృష్ణకుమారి తెలంగాణ శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ ప్రేంపావని తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్ ప్రవక్త సుదర్శన్ ప్రధాని మోడీ తమకు శత్రువు కమ్యూనిస్టులేనని చెప్పారనిగుర్తు చేశారు. ప్రస్తుత బిజెపి అసలు బిజెపి కాదనే భావన అర్ బాగా వచ్చిందని బిజెపి భావాలకు కట్టుబడని వ్యక్తులే ఎక్కువగా ఉన్నారని వివరించారు. నాయకులు చెబుతున్న అంశాలు వారి మాటలు కింది స్థాయిలోని ప్రజలకు చదువు రాని వారికి కూడా చేరాలని అప్పుడే అ సందేశాలు ప్రజలకు చేరుతాయన్నారు. “అసెంబ్లీలో ఒకే ఒక్కడు” పుస్తక రచయిత షేక్ హసీనను పుస్తకాన్ని తీసుకొచ్చినందుకు ప్రొత్సహించి సహకరించిన డి.కృష్ణకుమారిని శ్రీనివాస్ రెడ్డి అభినంధించారు. కవి రచయితలకు మనిషికి సమాజం నుండే అలోచనలు వస్తాయని రాజుల కాలంలో అస్తాన కవులు రాజుల గురించి మాత్రమే రచనలు చేసే వారని గుర్తు చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కమ్యూనిస్టుల చరిత్రను త్యాగాలు చేసిన వ్యక్తుల చరిత్ర పట్ల పుస్తకాలు రాయాల్సిన అవసరం ఉన్నదన్నారు. పుస్తకాన్ని రచించినందుకు షేక్ హసీనను అయన అభినందించారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల గొంతుకే కమ్యూనిస్టుల గొంతు అని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఎంఎల్ తీవ్ర ఒత్తిడి ఉంటుందని ఒకే ఎంఎల్ కావడంతో అన్ని రంగాలు అనేక సమస్యలను శాసనసభలో ప్రస్తావించాల్సి ఉంటుందని ఇందులో కూనంనేని సాంబశివరావు సఫలీకృతం అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. సిఅర్ ఫౌండేషన్ మహిళా సంక్షేమ కేంద్రం డైరక్టర్ డి.కృష్ణకుమారి మాట్లాడుతూ స్వాతంత్ర్యం నుండి ఇప్పటి వరకు చరిత్ర మరుగుణపడిన మహిళల చరిత్రను 'రెడ్ స్వాన్ పబ్లిషర్స్ వేదిక' ద్వారా ప్రతి మూడు నెలలకు ఒకసారి పుస్తకాన్ని తీసుకొస్తామని తెలిపారు. మార్చి చివరి నాటికి ఒక పుస్తకాన్ని తీసుకురానున్నట్టు వివరించారు. పుస్తక రచయిత హసీన మాట్లాడుతూ జీవితాలను త్యాగం చేసి నిత్యం ప్రజల పక్షాన నిలడుతున్న పార్టీ సిపిఐ అని కొనియాడారు.

## అయోధ్య ఆలయ ప్రారంభోత్సవానికి అద్వానీ!

మొదటిపేజీ తరువాయి...

అయోధ్య రామాలయం అంశం ఎప్పుడు, ఎక్కడ చర్చకు వచ్చినా వెంటనే గుర్తుకు వచ్చే పేర్లు ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషి అయితే వయోకారణాల దృష్యా వారిద్దరిని ఈ వేడుకకు రావద్దని చెప్పడం రామజన్మభూమి క్షేత్ర ట్రస్టు చెప్పడం పెద్ద దుమారం రేపింది. దీంతో వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 96 ఏండ్ల అద్వానీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని వీహెచ్ పీ అంతర్జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అలోక్ కుమార్ అన్నారు. అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవ ఏర్పాట్లు ఈనెల 16 నాటికి పూర్తికానున్నాయి. అదే రోజునుంచి ఆలయంలో మూల విరాట్‌ల ప్రాణ ప్రతిష్ఠ పూజలు ప్రారంభం అవుతాయి. అనంతరంజనవరి 22నరామాలయ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతారు. ప్రముఖ అధ్యాత్మికవేత్తలు దలైలామా, మాతా అమృతానందమయి, యోగా గురువు బాబా రాందేవ్, సినీ ప్రముఖులు అమితాబ్ బచ్చన్, రజినీకాంత్, మాధురీ దీక్షిత్, అరుణ్ గోవిల్, ప్రభాస్, దర్శకుడు మాధుర్ భండార్కర్, ప్రముఖ పారిశ్రామికవేత్తలు ముఖేశ్ అంబానీతో సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను అలయ ట్రస్టు అహ్వానించింది.

## పటిష్ట సంస్థగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్

మొదటిపేజీ తరువాయి...

టీఎస్పీఎస్సీ చైర్మన్, సభ్యుల రాజీనామా అమోదంతో ఉద్యోగాల నియామకాలకు అడ్డంకులు తొలగిపోయాయి. అతి త్వరలో టీఎస్పీఎస్సీ బోర్డు చైర్మన్, సభ్యులను సర్కార్ నియమించనుంది. చైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ లేదా ఐపీఎస్ అఫీసర్‌ను నియమించే అవకాశం ఉంది. ఇటీవలే యూపీఎస్సీ చైర్మన్‌ను సీఎం రేవంత్ కలిసిన విషయం తెలిసిందే. పారదర్శకంగా బోర్డు ఉండేలా కసరత్తు చేపట్టారు. ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. టీఎస్పీఎస్సీ బోర్డులో చైర్మన్‌తో పాటు 10 మంది సభ్యులు ఉండనున్నారు. బోర్డులో ఉండాల్సిన నిపుణుల కోసం ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. సీఎం విదేశీ పర్యటన తర్వాత కొత్త బోర్డు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడానికి ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. ఈ క్రమంలో తెలంగాణ సర్వీస్ కమిషన్‌పై సిఎం రేవంత్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

వివరాలు నమోదు చేయాలి. అన్యాయం అయిందన్న వారు దరఖాస్తులు చేసుకునే వెసులబాటు ఉండాలి. ధరణిలో ఎక్కినంత మాత్రాన తమకు ధోకా లేదన్న భావన లేకుండా చేయాలి. ధరణి స్థానంలో భూమాతను తీసుకొస్తామని కూడా ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించింది. ఈ క్రమంలో ముందుగా ధరణిలో సమస్యలను గుర్తించేందుకు కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో పేరుకు పోయన భూ సమస్యలకు కారణమైన పోర్టల్‌లో మార్పులు చేర్పులు చేస్తే తప్ప పరిష్కారం సాధ్యంకాదని, రెవెన్యూ అకారులు కూడా ప్రభుత్వానికి ఇప్పటికే సూచించారు. పోర్టల్‌లో సాంకేతికంగా అనేక సమస్యలు ఉన్నాయని నివేదించారు. దీంతో ధరణి పోర్టల్‌లో సమస్యలను తొలగించి సరికొత్తగా రూపొందించాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించడం ఓ మంచి అడుగుగా భావించాలి. చిత్తశుద్ధితో సమస్యలను అధ్యయనం చేసి పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి. క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించాలి. ఈ దిశగా ఐదుగురు సభ్యుల కమిటీ పనిచేయగలగాలి. సమాచారం తెప్పించుకుంటే.. అధ్యయనం చేయడం సులువు కాగలదు. కమిటీ ఇచ్చే నివేదిక ప్రకారం... తెలంగాణ ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది కనుక సమగ్ర అధ్యయనంతో ముందుకు సాగాలి. ధరణిపై వేసిన కమిటీలో కన్వీనర్‌తోపాటు నలుగురు సభ్యులను నియమించింది. భూ పరిపాలన ప్రధాన కమిషనర్... నవీన్ మిత్తల్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. రైతుల సమస్యలపై పట్టున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎం.కోదండరెడ్డి, మాజీ ఐఏఎస్, భూ పరిపాలన ప్రధాన కమిషనర్‌గా పని చేసిన రేమండ్ పీటర్‌ను ఈ కమిటీలో సభ్యులుగా స్థానం కల్పించింది. భూ చట్టాల నిపుణుడు, నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం అనుబంధ ఆచార్యుడు సునీల్, రెవెన్యూ చట్టాలపై అవగాహన ఉన్న రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బి.మధుసూదన్‌ను కూడా ఈ కమిటీలో నియమించారు. ఈ కమిటీ... ధరణి పోర్టల్లోని సమస్యలను గుర్తించి.. వారికి పరిష్కారాలను కనుగొని ప్రభుత్వానికి నివేదిక అందించాల్సి ఉంది. వీలైనంత త్వరగా ఈ నివేదిక ఇవ్వాలని.. కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలోని భూ సమస్యలకు పరిష్కారం చూపేలా ఈ కమిటీ పనిచేయనుందని పేర్కొన్న దరిమిలా సమస్యలపై ఫిర్యాదులును కూడా స్వీకరించాలి. ఏ భూములు ఎలా అక్రమాలకు గురయ్యాయో సమాచారం కూడా తెప్పించుకోవాలి. అలాగే గత బిఆర్ఎస్ పెద్దలు అక్రమంగా ఆక్రమించుకున్న భూములపైనా విచారణ జరగాలి. చెరువుల శిఖాలను ఆక్రమించుకుని బహుళ అంతస్థులు కట్టుకున్న వారి చిట్టాలను కూడా తీయాలి. ప్రధానంగా హైదరాబాద్ లాంటి నగరంలో చెరువులు మాయం అయ్యాయి. చెరువు శిఖాలను మాయం చేశారు. ఇవన్నీ కూడా బయటపడాలి. అప్పుడే ధరణి సంస్కరణలకు అర్థం ఉంటుంది. ధరణి పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు దోచుకుందని కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేసింది. అధికారంలోకి వస్తే... ధరణిని బంగాళాఖాతం వేస్తామని పదేపదే ప్రకటించింది. ధరణి పోర్టల్లో భూముల ఖాతాలు ఉన్న వారికే పట్టా పాసు పుస్తకాల జారీ చేస్తున్నారు. ధరణి వెలుపల 18 లక్షల మంది వరకు ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. ధరణి పోర్టల్‌తో లక్షల్లో పెండింగ్ సమస్యలు ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించింది. వీటన్నింటిపై సమగ్రంగా అధ్యయనం చేసి పోర్టల్‌ను పునర్నిర్మించే బాధ్యతను కమిటీకి అప్పగించింది. కొత్త సమస్యలు తలెత్తకుండా... ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుకోవడంలో ఈ కమిటీ సమగ్రంగా పనిచేయాలి. ఇప్పటికే ధరణి పోర్టల్‌లో 33 మాడ్యూళ్లను అమల్లోకి తీసుకొచ్చినా... భూముల సమస్యలు పరిష్కారం కాలేదు. అందుకే భూమాత పోర్టల్ తీసుకురావడానికి ముందే... ఉన్న సమస్యలకు పరిష్కరించి.. అవి మళ్లీ తలెత్తకుండా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. పట్టా భూములతో పాటు అన్ని రకాల భూముల సమస్యలను పరిష్కరించ గలిగేలా చూడాలి. ఈ ఐదుగురు సభ్యుల కమిటీ జిల్లాల్లో పర్యటించి.. భూ సమస్యలపై అధ్యయనం చేయాలి. కమిటీకి కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని ప్రభుత్వం సూచించింది. భూ సమస్యల మూలాలను కనుగొని... వాటి పరిష్కారాలపై అధ్యయనం చేసి వీలైనంత త్వరగా నివేదిక అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇకపోతే ప్రధానంగా దేవాదాయ, వక్ఫ్ భూములను కాజేశారు. ఇటీవలి భూసమగ్ర సర్వేలా జిల్లాల వారీగా దేవాదాయ భూమల గుర్తింపు స్వాధీనంపై తెలంగాణ దేవాదాయ శాఖ ప్రకటన చేయలేకపోయింది. ఏ గ్రామంలో ఎంత భూమి ఉందో గుర్తించిన దాఖలాలు లేవు. ఆయా గ్రామాల్లో కోట్ల విలువైన భూములు ఉన్నా వాటిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదో చెప్పడం లేదు. అలాగే అర్చక సంఘాలు, బ్రాహ్మణ సంఘాలు కూడా క్షేత్రస్థాయి వివరాలను ప్రభుత్వానికి నివేదించినా పట్టించుకోలేదు. ఆలయ భూములు అన్యాక్రాంతం అయినా,ఆలయాల్లో ధూపదీప నైవేద్యం కరువైనా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. గ్రామస్థాయిలో సర్పంచ్‌లు కూడా దేవాదాయ భూముల గురించి తెలిసినా పెద్దగా పట్టించుకోవడం లేదు. జిల్లా ఎండోమెంట్ అధికారులు కూడా ఇలాంటి వాటి జోలికి వెళ్లడం లేదు. అసిస్టెంట్ కమిషనర్లు ఉత్సవ విగ్రహాల్లో ఆలయ భూముల అన్యాక్రాంతాన్ని పట్టించుకోవడం లేదు. కోట్లాది రూపాయల విలువైన భూములను కాపాడే క్రమంలో తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వెనక..కబ్జాల మోసం దాగివుంది. పదేళ్ల కెసిఆర్ పాలనలో కనీసం ఒక్క ఎకరా కూడా స్వాధీనం చేసుకున్న దాఖలాలు లేవు. గ్రామాల్లో మాన్యాలను మింగేసిన ఘనుల భరతం పట్టాలి. గుళ్ల పేరుతో ఉన్న ఆస్తులను కొందరు అక్రమార్కులు కబ్జా చేసుకున్నారు. ధరణిలో తమపేరుతో ఎక్కించే సుకున్నారు. ఇలా వేల ఎకరాల వరకు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి విలువ ఇప్పుడు వేలకోట్లల్లో ఉంటుందని అంచనా. కనీసం ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి కౌలు చెల్లించే విధంగా వేలం కూడా నిర్వహించలేని దుస్థితి నెలకొంది. ఇలాంటి భూములను కూడా గుర్తించి స్వాధీనం చేసుకుని కబ్జాచెరకు విముక్తి కలిగించాలి.



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : తెలంగాణలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. రేవంత్ రెడ్డి కోరుకున్నదే జరిగింది.. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డితోపాటు సభ్యుల రాజీనామాను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ బుధవారం ఆమోదించారు. దీంతో విద్యా ఉద్యోగాల విషయంలో పట్టుదలగా ఉన్న సీఎం రేవంత్ కు ఇప్పుడు నూతన చైర్మన్, సభ్యుల నియామకానికి మార్గం సుగమమైంది. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ బి.జనార్ధన్‌రెడ్డి, ఐదుగురు సభ్యులు గత డిసెంబర్‌లో తమ పదవులకు రాజీనామా చేశారు. అయితే రాజీనామాల ఆమోదం విషయంలో గవర్నర్ ఆచితూచి అడుగులు వేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రాజీనామాలు ఆమోదించాలని గవర్నర్‌కు లేఖ రాశారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యులు లేకపోవడంతో ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేకపోతోందని లేఖలో పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం ప్రభుత్వం కూడా గవర్నర్‌కు లేఖ రాసింది. రాజీనామాల ఆమోదం విషయంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వెల్లడించింది. ఈ క్రమంలో గవర్నర్ రాజీనామాలకు జాప్యం జరిగింది. 2023 ఏప్రిల్ నుంచి ఉద్యోగ ప్రకటనలు జారీ చేసింది. 503 ఉద్యోగాలతో గ్రూప్?1 నియామకాలకు టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. తర్వాత వరుసగా 30 వేల ఉద్యోగాల భరీతకి కూడా నోటిఫికేషన్లు రిలీజ్ చేసిందిపెద్ద సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి పూనుకోవడంతో టీఎస్‌పీఎస్సీలోనే దొంగలు తయారయ్యారు. గ్రూప్?1తోపాటు పలు పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు బయటకు రిలీజ్ చేశారు. దీంతో ఒక్కసారిగా టీఎస్‌పీఎస్సీ ప్రతిష్ట దిగజారింది. పోలీసు కేసులు నమోదు కావడం, ఉద్యోగులు జైలుకు వెళ్లడం, అప్పటికే నిర్వహించిన పరీక్షలన్నీ రద్దు చేయడం తదితర చర్యలు కమిషన్‌ను అప్రతిష్టపాలు చేశాయి. ఈ నేపథ్యంలో విపక్షాలతోపాటు, నిరుద్యోగులు కమిషన్ చైర్మన్‌తోపాటు సభ్యులను మార్చాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. కానీ, గత ప్రభుత్వం ఉలుకు పలుకులేకుండా వ్యవహరించింది. తర్వాత పరిస్థితులు సద్దుమణిగాయి. దీంతో పరీక్షలు మళ్లీ నిర్వహించేందుకు టీఎస్‌పీఎస్సీ తేదీలను ప్రకటించింది. దీంతో నిరుద్యోగులు మళ్లీ చదువుపై దృష్టిపెట్టారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలని భావిస్తోంది. ఇప్పటికే కమిషన్ లేకపోవడంతో గ్రూప్ -2 ఎగ్జామ్స్ వాయిదా పడ్డాయి. మరికొన్ని నోటిఫికేషన్లు వెలువడి ఎగ్జామ్ షెడ్యూల్ కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి ఉంది. దీంతో కమిషన్ ను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కారు యోచిస్తోంది. మరోవైపు గతంలో పేపర్ లీకేజీ ఘటనతో అప్రతిష్ఠపాలైన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళనలో భాగంగా బోర్డులో సభ్యుల సంఖ్యను సైతం పెంచాలని రేవంత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. టీఎస్ పీఎస్ సీ చైర్మన్ సహా 11 మంది సభ్యులతో కొత్త బోర్డు ఏర్పాటుకను త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. జనవరి చివరి నాటికే ఈ ప్రక్రియను పూర్తి చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. గ్రూప్ పరీక్షలు, ఇతర విభాగాల ఎగ్జామ్స్ అన్ని కొత్త బోర్డు ఏర్పాటు తర్వాత ఇప్పటికే అధ్యయనం చేసిన యూపీఎస్ సీ పరీక్షలన నిర్వహణ మాదిరి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అనుకుంటున్నారు. టీఎస్ పీఎస్ సీ చైర్మన్ రేస్ లో మాజీ ఐఎఎస్ అకునూరి మురళి ముందు వరసలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై రేవంత్ సర్కారు త్వరలోనే క్లారిటి ఇవ్వబోతుంది

## ఎపిలో ఫలించని బిజెపి ఎత్తులు

### పార్టీని నమ్ముకున్నా లాభం లేదన్న రీతిలో నేతలు




అమరావతి, యదార్థవాది ప్రతినిధి : ఎన్నికలకు మరెంతో కాలం లేకపోవడంతో ఎపిలో ఎలాగైనా పట్టు సాధించాలన్న యోచనలో బిజెపి ఉంది. ఇటీవల బిజెపి తన ప్రచారం ముమ్మరం చేయడంతో పాటు, ఎక్కువ సీట్లు సాధించడం లక్ష్యంగా రాజకీయ ఎత్తులు వేస్తోంది. అయితే ఇదంతా ఒక ఎత్తయితే బిజెపికి చెందిన నేతలే మెల్లగా జారుకుంటున్న తీరు పార్టీని కలవరానికి గురి చేస్తోంది. పార్టీని నమ్ముకున్నా పెద్దగా లాభపడ్డదేమీ లేదన్న భావనలో పలువురు నేతలు ఉన్నారు. ఇప్పటికే బీజేపీలో ముఖ్యమైన నాయకులు కమలం పార్టీ నుంచి తప్పుకోవాలని చూస్తున్నట్లుగా సమాచారం. ఐదేళ్లు పార్టీలో ఉన్నా పెద్దగా లాభం లేదన్న భావనలో ఉన్నారు. దీంతో ఎపిలో ఎన్నికల్లో పాగా వేద్దామనుకుంటున్న బీజేపీకి కష్టాలు ఎదురవుతున్నాయి. క్రమశిక్షణగల పార్టీగా పేరున్నప్పటికీ... ఏపీలో మాత్రం బీజేపీ ఎదగడం లేదు. ఢిల్లీలో ఏపీకి పెద్దదిక్కులాంటి వెంకయ్య ఉపరాష్ట్రపతి పదవినుంచి దిగిపోవడంతో పరిస్థితుల్లో బాగా మార్పు వచ్చింది. రాయలసీమ జిల్లాలకు చెందిన నేతలు సైతం పార్టీలో అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఎన్నికలు సమీపిస్తోన్న సమయంలో పార్టీ నుంచి కీలక నేతలు బయటకు వెళ్లిపోతుండటం పార్టీ శ్రేణులనూ కలవర పెడుతోంది.

## జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు సిద్దిపేట వాసి ఎంపిక



సిద్దిపేట యదార్థవాది ప్రతినిధి67వ జాతీయ స్థాయి పాఠశాలల క్రికెట్ పోటీలకు రోళ్ల ఋత్విక్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (SGFI)కు ఎంపికైనట్లు హైదరాబాద్ జిల్లా కార్యదర్శి సోమశేఖర్ హైదరాబాద్ జిల్లా అండర్ -17 క్రికెట్ కోచ్ ప్రదీప్ తెలిపారు. సిద్దిపేట కు చెందిన ఋత్విక్ రోళ్ల గత డిసెంబర్‌లో గద్వాలలో హైదరాబాద్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించడమే కాకుండా హైదరాబాద్ జిల్లా కెప్టెన్ గా వ్యవహారించాడు టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఋత్విక్ ఈ నెల 16 నుంచి 23 వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరగనున్న అండర్ -17 జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఋత్విక్ ను సిద్దిపేట క్రికెట్ అసోసియేషన్ క్రీడాకారులు అభినందించారు.

# ఎపి విభజన కారకుడు చంద్రబాబు




**2008లోనే తెలంగాణకు అనుకూలంగా లేఖ**
**హోదా వద్దు ప్యాకేజీ ముద్దు అన్న వ్యక్తి**
**ఆర్థిక పరిస్థితి అప్పటికన్నా ఇప్పుడే మెరుగు**
**అయినా ప్రభుత్వంపై బాబు బురదజల్లే యత్నం**
**మండిపడ్డ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్**

అమరావతి, : రాష్ట్రంలో వైసీపీ మినహా అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్న వ్యక్తి చంద్రబాబు అని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శించారు. రాష్ట్ర విభజనకు ప్రధాన కారకుడు చంద్రబాబేనని ఫైర్ అయ్యారు. 2008లో తెలంగాణ ఏర్పాటుకు లేఖ రాశాడు చంద్రబాబు.. ఏపీకి స్పెషల్ క్యాటగిరీ స్టేటస్ పోవటానికి చంద్రబాబు కారణం కాదా అని అన్నారు. హోదా వద్దు ప్యాకేజీ చాలు అని ఎందుకు అన్నారని నిలదీసిన అయన.. ప్రత్యేక ప్యాకేజీ కూడా సాధించుకోలేక పోయారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పు జనాభా ప్రకారం, ఆస్తులు లొకేషన్ బట్టి విభజన చేస్తే చంద్రబాబు ఎందుకు మాట్లాడ లేదని ప్రశ్నించారు. పోలవరం ఆలస్యానికి గత ప్రభుత్వమే కారణం. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కేంద్రం నుండి మన వాటా నిధులు మేము సాధిస్తున్నాం. రాష్ట్రానికి ఇబ్బంది కలిగించే నిర్ణయాలు చంద్రబాబు తీసుకున్నారన్నారు. అందుకే ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని బుగ్గన మండిపడ్డారు. ఇకపోతే ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఆధారంగా ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని ప్రశ్నించారు. ఐదేళ్ల టీడీపీ ప్రభుత్వ పాలనలో అప్పు 22 శాతం పెరిగింది. టీడీపీ హాయంలో రూ,2,71,797 కోట్ల అప్పులు చేశారు. అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నాలుగున్నరేళ్లలో 12 శాతం మాత్రమే అప్పులు జరిగాయి. ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా అసత్య ప్రచారం చేస్తున్నాయి. రూ.13 లక్షల కోట్లు అప్పు చేశామని చంద్రబాబు చెబుతున్నారు. అప్పులపై నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు. ఏ ఆధారంగా ఏపీ ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో రెవెన్యూ అరు శాతం కాగా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 16.7 శాతం రెవెన్యూ రాబడి వచ్చిందని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందనే ఓపీఎస్ కేంద్రం వెనక్కి వెళ్లిందని బుగ్గన తెలిపారు. కోవిడ్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇబ్బంది అయ్యిందన్నది వాస్తవం అన్నారు బుగ్గన.. కానీ, పెండింగ్ బిల్స్ 1,90 వేల కోట్లు ఉన్నాయని ఎవరు చెప్పారు మీకు? అని ప్రశ్నించారు. ఆర్బీఐ విడుదల చేసిన డాక్యుమెంట్ లో 15 ఏళ్ల డేటా ఉంటుంది.. టీడీపీ హయాంలో వార్షిక అప్పు 22 శాతం ఉంటే.. మా ప్రభుత్వంలో 12 శాతమే అన్నారు. ఆర్బీఐ, ఆర్థిక శాఖ, బ్యాంకులకు తెలియకుండా అప్పులు చేయటం సాధ్యం అవుతుందా? అని ప్రశ్నించారు. స్థూల ఉత్పత్తిపై టీడీపీ హయాంలో అప్పు 2,59,000 కోట్లు.. అంటే 7 శాతం నిష్పత్తి.. మా ప్రభుత్వంలో స్థూల ఉత్పత్తిలో 2,26,000 కోట్ల అప్పు.. నిష్పత్తిలో 5.6 శాతమే అన్నారు. మా ప్రభుత్వ హయాంలో స్థూల ఉత్పత్తి 10,84,000 కోట్లు.. టీడీపీ హయాంలో స్థూల ఉత్పత్తి 6,98,000 కోట్లు.. ఉద్యోగుల పీఎఫ్ ఖాతాలు 2018-19లో రూ.44,86,000.. 2022-23లో పీఎఫ్ ఖాతాలు రూ.60, 78,000.. మరి ఉద్యోగాలు పెరిగినట్లా కాదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలకు పేర్లు పెడుతున్నారని.. ఆయన వయసుకు ఇలా పేర్లు పెట్టడం పద్ధతిగా ఉంటుందా? అని ప్రశ్నించారు. మా ఎమ్మెల్యేలు చంద్రబాబు కు పేర్లు పెట్టలేరా అని ప్రశ్నించారు. మాకు సంస్కారం ఉంది కనుకే ఇటువంటి వ్యాఖ్యలు చేయటం లేదన్నారు. కర్నూలుకు చంద్రబాబు చేసిందేమీ లేదు. చంద్రబాబు ప్రతీ ఊరికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలకు పేర్లు పెడుతున్నారు. లోకేశ్‌కు మేము పేరు పెట్టలేమా?. రాష్ట్రంలో అన్ని పార్టీలతో చంద్రబాబు దోస్తీ చేస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్, కమ్యూనిస్టులు, జనసేన పార్టీలతో బాబు దోస్తీ. రాష్ట్ర విభజనపై చంద్రబాబు అనేకసార్లు మాట మార్చారు. రాష్ట్ర అప్పులకు చంద్రబాబు కారణం కాదా అని అన్నారు. ప్రత్యేక హోదా రాకపోవడానికి కారణం చంద్రబాబు కాదా అన్నారు. ప్రత్యేక హోదా వదిలేసి ప్యాకేజీకి చంద్రబాబు ఎందుకు ఒప్పుకున్నారు. టీడీపీ, కాంగ్రెస్ కలిసి రాష్ట్ర విభజన చేశాయి. ప్రత్యేక హోదా వదిలేశారు, ప్యాకేజీ రాబట్టలేకపోయారు. పోలవరం ఆలస్యానికి గత ప్రభుత్వమే కారణం. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కేంద్రం నుండి మన వాటా నిధులు మేము సాధిస్తున్నాం. రాష్ట్రానికి ఇబ్బంది కలిగించే నిర్ణయాలు చంద్రబాబు తీసుకున్నారని వ్యాఖ్యలు చేశారు.

## మా కుటుంబంలో దశాబ్దాలుగా విభేదాలు

**ఇంతకాలం నేను సర్దుకుంటూ వచ్చా**
**విజయవాడలో ఎవరిని నిలబెట్టినా గెలుస్తారు**
**కేశినేని చిన్ని సంచలన వ్యాఖ్యలు**

విజయవాడ, : టీడీపీకి రాజీనామా చేసిన ఎంపీ కేశినేని నాని వైసీపీలో చేతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ తనకు సీటు ఇస్తే విజయవాడ ఎంపీగా గెలచితీరుతానని అంటున్నారని, అలాగే టీడీపీ తరఫున కేశినేని చిన్నికి సీటు వస్తే అన్నాదమ్ములు ఇద్దరూ పోటీ పడతారా అన్న ప్రశ్నకు సమాధానంగా చిన్ని మాట్లాడుతూ.. తెలుగుదేశం తరఫున చంద్రబాబు నాయుడు ఒక కార్యకర్తను నిలబెట్టినా లక్షన్నర ఓట్ల మెజారిటీతో గెలుస్తామని అయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేశినేని నాని, జగన్.. ఎవరన్నా కానీ.. ఇక్కడ ఏడు నియోజకవర్గాలను టీడీపీ కైవశం చేసుకుంటుందన్నారు. కేశినేని నాని అహంకారంతో గొడవపడి అందరినీ దూరం చేసుకున్నారని చిన్ని అన్నారు. తాను మాత్రం పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. తన సోదరుడు చాలాసార్లు విమర్శలు చేశారని, అయినా తాను ఎప్పుడూ విమర్శించలేదని అన్నారు. తన భార్యపై ఒక స్టిక్కర్ చేసి పెట్టారని, ఒక ఎంపీగా ఆయన చేయవచ్చా? అని ప్రశ్నించారు. చాలా సార్లు మీడియాతో రకరకాలుగా తనపై, తన కుటుంబంపై అవమానం చేస్తూ మాట్లాడారని.. అయినా తాను ఏ రోజూ మాట్లాడలేదని కేశినేని చిన్ని పేర్కొన్నారు. ఎంపీ కేశినేని నాని ఎన్ని అంటున్నా 1999 నుంచి తానే సర్దుకుపోతూ వచ్చానని ఆయన సోదరుడు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. తమ కుటుంబంలో అప్పటి నుంచి కలహాలు ఉన్నాయని.. వాటితో తెదేపాకు, అధినేత చంద్రబాబుకు సంబంధమేంటని ప్రశ్నించారు. బుధవారం సీఎం జగన్‌ను కలిసిన అనంతరం కేశినేని నాని విమర్శలు చేసిన నేపథ్యంలో చిన్ని స్పందించారు. మా కుటుంబంలో దశాబ్దాలుగా సమస్యలు ఉన్నాయి. ఎంపీ టికెట్ ఇచ్చి రెండుసార్లు ఆదరించిన నందమూరి, నారా కుటుంబాలను విమర్శించే స్థాయి కేశినేని నానికి లేదు. అమరావతిని సర్వనాశనం చేసిన జగన్ చెంతకు అయన చేరడాన్ని విజయవాడ ప్రజలు హర్షించరు. చంద్రబాబు పెట్టిన రాజకీయ భిక్షను మరచి మాట్లాడటం తగదు. స్టిక్కర్ గురించి నా భార్యపై మీరు దొంగ కేసు పెట్టారు.

శ్రీకాకుళంయదార్థవాది: శ్రీకాకుళం జిల్లా పలాస మండలం సున్నాడకి చెందిన కుమ్మరి సింహాద్రి అనే రైతు రెండు ఎకరాల్లో వరి సాగు చేశారు. 60 బస్తాల (80 కేజీలు) దిగుబడి వచ్చింది. ధాన్యం అమ్ముకునేందుకు స్థానికంగా ఉన్న లొద్దభద్ర ఆర్‌బికెకు తీసుకువెళ్లి వివరాలు నమోదు చేయించుకున్నారు. ధాన్యాన్ని పలాసలోని ఓ మిల్లుకు కేటాయించారు. మిల్లు దగ్గర అన్‌లోడింగ్ చేయించడానికి నానా అవస్థలు పడ్డాడు. మూడు రోజుల పాటు మిల్లుకు సమీపంలోని పడుగాపులు కాస్తున్నారు. బూర్జ మండలం కిలంత్రికి చెందిన అర్.పట్టాభినాయుడు మూడు ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేశారు. 120 బస్తాలు వచ్చాయి. అమ్ముకునేందుకు అల్లి గ్రామంలోని కొనుగోలు కేంద్రానికి వెళ్లగా వివరాలను నమోదు చేసిన సిబ్బంది గార మండలంలోని ఓ మిల్లుకు తరలించాలని చెప్పారు. కిలంత్రి నుంచి సుమారు 55 కిమీ దూరంలోని మిల్లుకు తీసుకు వెళ్లేందుకు అద్దెకు వాహనాన్ని ఎదురవుతున్న ఇబ్బందులు: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఇప్పటి వరకు 3,99,857 మంది రైతుల నుంచి 24.27 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. వీటి విలువ రూ.5302.09 కోట్లుగా ఉంది. గత రెండేళ్లుగా అన్‌లైన్‌లోనే ధాన్యం కొనుగోలు చేస్తున్నా ఈ సంవత్సరం ఆ ప్రక్రియ కొంత క్లిష్టతరంగా మారింది. రాష్ట్రంలో రాజకీయ పలుకుబడి, పైరవీలు చేసే మిల్లర్లే అధిక పరిమాణంలో ధాన్యం తీసుకుంటున్నారని గుర్తించిన ప్రభుత్వం ఈసారి అందరికీ ధాన్యం కేటాయించాలని నిర్ణయించింది. చిన్న మిల్లర్లకు నష్టం మాట పక్కన పెడితే ఇప్పుడు రైతులకు తీవ్ర ఇబ్బందులను తెచ్చి పెడుతోంది. చిన్న మిల్లుల కెపాసిటీ తక్కువ ఉండటంతో పాటు తగినంత స్థలం లేకపోవడంతో అన్‌లోడింగ్‌కు రెండు, మూడు రోజుల పాటు మిల్లుల వద్దే ధాన్యం బస్తాలను తీసుకువెళ్లిన ట్రాక్టర్లు ఉండిపోతున్నాయి. రొటేషన్ పద్ధతిలో మిల్లులకు ధాన్యం కేటాయించాల్సి ఉన్నా? చిన్న మిల్లులకు ధాన్యం వెల్లువలా వచ్చి పడుతున్నాయి. తమకు లోడ్‌లు అపాలని చిన్న మిల్లర్లు సైతం జిల్లా అధికారులు మొత్తుకుంటున్నా? అటువంటి సమస్య ఉత్పన్నం కాదని అధికారులు చెప్పినా అదే పునరావృతం అవుతోంది. అమ్మిన ధాన్యాన్ని 40 నుంచి 50 కిమీ దూరంలో ఉన్న మిల్లులకు తరలించడంలో అన్నదాతలు నానాపాట్లు పడుతున్నారు. అన్‌లైన్ ఇబ్బందులు, అన్‌లోడింగ్ సమస్యలతో దళారుల వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. ధాన్యం అమ్మకంలో రూ.200 నుంచి రూ.300 నష్టపోయినా ఇన్ని ఇబ్బందులు ఎవరు పడతారంటూ కమిషన్ ఏజెంట్లకే ఇచ్చేస్తున్నారు. దానికి అదనంగా రెండు, మూడు కేజీలు ధాన్యమిస్తున్నారు. అమదాలవలస మండలం ఇసకలపేట గ్రామానికి చెందిన తమ్మినేని నర్సింగరావు 33 ధాన్యం బస్తాలను (80 కేజీలు) బస్తా రూ.1400లకు ఇచ్చేశాడు. వాస్తవానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం బస్తాకు రూ.1746.40 రావాల్సి ఉంది. ధాన్యానికి ఎక్కువ ధర కోసం ఓపికతో ఉన్నరైతులు కొనుగోలు కేంద్రం వద్ద నిరీక్షిస్తున్నారు. రబీ సీజన్ పనులు, ధాన్యం కొనుగోలు ఇబ్బందులతో పాటు రబీ సీజన్ పనులు ఉన్న వారు మాత్రం కమిషన్ ఏజెంట్లకే తమ ధాన్యాన్ని ఇచ్చేస్తున్నారు.

ఎక్కువైపోతున్నాయి. ఎందుకంటే 2020, 2021లలో కరోనా కొట్టిన దెబ్బకు ఇంకా కోలుకోలేకపోతున్నాయి కొన్ని ఇండస్ట్రీలు. ముఖ్యంగా బాలీవుడ్‌ను అయితే చావు దెబ్బ కొట్టింది కరోనా. మన తెలుగు ఇండస్ట్రీని కూడా బాగానే దెబ్బతీసింది. ఇదిలా ఉంటే ఇప్పుడున్న కరోనా కేసులు సంక్రాంతి సినిమాలపై ఏదైనా ప్రభావం చూపిస్తాయా అనే ఆసక్తి అందరిలోనూ ఉంది.దాని మీద ఎవరూ ఫోకస్ చేయట్లేదు కాబట్టి సరిపోతుంది కానీ కేసులు పెరిగితే మాత్రం కచ్చితంగా ప్రజల్లో ఆందోళన రేగడం అయితే ఖాయం. ఇప్పటికే మొన్న న్యూ ఇయర్ పార్టీస్ అన్నీ చాలా వరకు ఖాళీగానే కనిపించాయి. హాయిగానే ఇంట్లోనే ఉండి న్యూ ఇయర్ సెలబ్రేట్ చేసుకున్నారు.కరోనా భయంతో కూడా జనాలు బయటికి రాలేదనే విషయం అర్థమవుతుంది. ఇలాంటి సమయంలో సంక్రాంతికి ఒకేసారి 4 సినిమాలు వస్తున్నాయి. మరి వీటిపై కూడా ఈ వైరస్ ప్రభావం ఉంటుందా అనేది చూడాలి. ఇప్పుడున్న పరిస్థితులు చూస్తుంటే మాత్రం కచ్చితంగా అలాంటి భయాలు అయితే అవసరం లేదు. కానీ ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం కాబట్టి కరోనా సమస్యను పూర్తిగా తీసి పక్కన కూడా బెట్టలేం.

# యువతకు చోదశక్తిగా స్వామి వివేకానంద

### చికాగో ప్రసంగంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు
### స్వామితో ప్రేరణ పొందిన సిస్టర్ నివేదిత



కోల్‌కతా, : బలహీనతల్ని తొలగించుకో. పౌరుషాన్ని ప్రసాదించుకో. మనిషిగా మసలుకో. లే..... లెమ్ము అంటూ యువతను జాగృతం చేసిన వేదాంతభేరి స్వామి వివేకానంద. భారతదేశాన్ని ప్రేమించడమెలాగో, ఉద్ధరించడమెలాగో నేర్పిన మహనీయుడు స్వామి వివేకానంద! దేశ ప్రజలందరికి అత్మవిశ్వాసం క్రియా శూరత్వం కావాలి. ఈ అవసరం నాకు స్పష్టంగా కనిపిస్తుంది అని నొక్కి చెప్పారు. భగవంతుడి పట్ల నమ్మకం లేనివాడు నాస్తికుడు అనేది ఒకప్పటి మాట. వివేకానందుడు గొప్ప తాత్వికుడు. అతని ముఖ్య బోధనల ప్రకారం అద్వైత వేదాంతం తత్త్వ శాస్త్రములోనే కాకుండా, సామాజికంగా రాజకీయంగా కూడా ఉపయోగ పడుతుంది. అందుకే ఆయన చికాగో సర్వమత సమ్మేళనంలో చేసిన ప్రసంగం నేటికీ చిరస్మరణీయంగా నిలిచిపోయింది. మహోన్నతమైన అదర్శం ఎన్నుకుని నీ జీవితాన్ని మలుచుకోవాలని అంటాడు. భారతదేశ ఘనతను వర్ణిస్తూ ఆయన ఒక్కడే తన ప్రసంగం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పాడు. విశాలమై అనంత విస్తృతిని పొంది తోటి మానవ జాతినే కాక పశుపక్ష్యాదులతో సహా సమస్త ప్రాణికోటి చేత సర్వజగత్తు ఉచ్చంనీచం లేకుండా తనతోనే ఉన్నట్లు భావించాలని అంటారు. సరిగ్గా గీతోపదేశంలో శ్రీకృష్ణ పరమాత్ముడు బోధనలను ఆయన తన వాక్యాల్లో సూటిగా చెప్పారు. మనిషిలో అహం తగ్గి, ఇతరులను ప్రేమించాలన్న భారతీయ ఐతిహ్యాలకు ప్రతీకగా వివేకానందుడి ఉపన్యాసాలు ప్రేరణగా నిలిచాయి. అందరు తనవారనుకుంటేనే నిజమైన స్వేచ్ఛ లభిస్తుందనే వేదాంత తత్వానికి చెందిన వ్యక్తి వివేకానందుడు. ఆయన బోధనలు, అనుసరించిన మార్గాలు నేటికీ యువతకు ప్రేరణగా నిలుస్తాయి. పిరికితనానికి మించిన మహాపాపం ఇంకోటి లేదు. ఒక దెబ్బతింటే రెట్టింపు అవేశంతో పది దెబ్బలు కొట్టాలి, అప్పుడే మనిషినని అనిపించుకొం టావు. పోరాడుతూ చనిపోయినా ఫర్వాలేదు. కాని పోరాటం అవసరం అంటాడు. అత్మవిస్వాసం లేకపోవడం అనేది క్షమించరాని నేరం. గొప్ప వ్యక్తుల జీవతాలన నిశితంగా పరిశీలిస్తే వారిని నడిపిం చింది అత్మవిశ్వసమేనని తెలుస్తుంది. ప్రేమ... డబ్బు... జ్ఞానం.. చదువు... దేనికోసమైనా తపనపడుతూ పిచ్చివాడై పోయేవాడికి అది తప్పకుండా దొరుకుతుందంటాడు. అందుకోసం మనం ఉడుంపట్టు లాంటి పట్టుదల, సంకల్పబలం, శ్రమించే తత్వం కనబర్చాలని ఉద్బోధించాడు. అతడి జీవితంపై రామకృష్ణ పరమహంస ప్రభావం ఎంతగానో ఉంది. సామాన్యుడిగా ఉన్న నరేంద్రుడు వివేకానందుడిగా మారడానికి గురువుగా రామకృష్ణ పరమహంస ఎంతగానో ప్రభావితం చేస్తాడు. జీవితంలో గురువు అవసరం ఎంతగా ఉంటుందో పరమహంస వల్ల తెలుస్తుంది. పేదవారి సేవతో భగవంతుని సేవ అనే పదాన్ని ప్రతిపాదించి అది వివేకానందుడికి బోధించడం వల్లనే ఇవాళ రామకృష్ణ అశ్రమాలు సేవలో తరిస్తున్నాయి. వ్యక్తిగత మోక్షం పై వ్యామోహం కూడా వదిలివేసి, ఇతరులను బంధవిముక్తులను చెయ్యడమే మనిషికి జ్ఞానోదయము అని నమ్మిన మనిషి రామకృష్ణ పరమహంస. అదే వేదవాక్కుగా జీవించి దరిద్ర నారాయణులకు సేవచేయడమే పరమౌషధమని నమ్మిన వ్యక్తి వివేకానందుడు. వేదాంత సారాన్ని ఒక్కముక్కలో రామకృష్ణుడు చేసిన బోధనలు వివేకానందుడి గతిని మార్చాయి. అందుకే స్వామి వివేకానందను కలుసుకొని, ఆయన సాంగత్య భాగ్యం పొందిన విషయాలను ఘనంగా చాటారు సిస్టర్ నివేదిత. అయున ప్రభావం పాశ్చాత్యదేశాల వైఖరినే అమూలాగ్రం మార్చివేసి ఉంటుందని సోదరి నివేదిత వ్రాసింది. పాశ్చాత్య దేశాలకు మాత్రమే కాదు, భారతదేశానికి మాత్రమే కాదు, ప్రపంచానికే అన్వయించే భావన స్వామిది. స్వామి వివేకానంద అమృత వాక్కులు నిత్యసత్యాలు.

# రామకృష్ణ సమాధే మఠంగా మార్పు

### నేటికీ ప్రపంచ ప్రఖ్యాత మఠంగా సేవలు



కోల్‌కతా, : రామకృష్ణ పరమహంస చనిపోయిన తరువాత ఆయన శిష్యులందరూ కలిసి బరనగూర్‌లోని ఒక అద్దె ఇంట్లో నివాసం ప్రారంభించారు. ఆ ఇల్లు చాలా పాతది అయినప్పటికీ నగరం రణగొణ ధ్వనులకు చాలా దూరంగా గంగానది ఒడ్డున ఉండేది. అక్కడి నుండి రామకృష్ణుల వారి సమాధి చాలా దగ్గరగా ఉండేది. అక్కడే రామకృష్ణ మఠం స్థాపించడం జరిగింది. అక్కడున్న యువసన్యాసులకు రెండే లక్ష్యాలు ఉండేవి. ప్రజలకు సేవ చేయడం, ముక్తిని సాధించడం. కొద్ది మంది యువకులు తమ కుటుంబాల్ని వదిలిపెట్టి సన్యాసులుగా మారారు. నరేంద్రుడు కూడా సన్యాసిగా మారి ఆ మఠానికి నాయకుడయ్యాడు. ఆ యువ సన్యాసులు తిండి, బట్ట గురించి పెద్దగా ఆలోచించేవారు కాదు. ఉపవాసం ఉన్నపుడు కూడా తమ చదువును ధ్యానాన్ని నిర్లక్ష్యం చేసేవారు కాదు. నరేంద్రుడు వారికి సంస్కృతాన్ని బోధించేవాడు. అక్కడికి విచ్చేసే సందర్శకులకి గురువుగారి బోధనలను విడమరిచి చెప్పేవాడు. నరేంద్రుడు సన్యాసం స్వీకరించి వివేకానందుడిగా మారాడు. భారతదేశం అతని గృహమైంది. ఇక్కడి ప్రజలు అతని సోదర, సోదరీమణులయ్యారు. దురదృష్టవంతులైన తన సోదరుల కన్నీళ్ళు తుడవడం అతనికి ఎంతో ఆనందాన్ని కలిగించే పని. దేశమంతా పర్యటించాడు. తనకున్న ఆస్తి అంతా ఒక కాషాయ వస్త్రము, ఒక కమండలము, శిష్యగణం మాత్రమే. ఈ పర్యటనలో అతను ఎన్నో పుణ్యక్షేత్రాలను సందర్శించాడు. దారి మధ్యలో గుడిసెల్లోనూ, సత్రాలలోనూ నివసించేవాడు, కటిక నేలమీదనే నిద్రించేవాడు. అనేక మంది సాధువుల సాంగత్యంలో గడిపాడు. ఆధ్యాత్మిక చర్చలతో, పవిత్ర కార్యాల గురించిన చర్చలతో సమయం గడిపేవాడు. చాలా దూరం కాలినడకనే నడిచేవాడు. ఎవరైనా దయ తలిస్తే ఏదైనా వాహనంలో ఎక్కేవాడు. ఆళ్వార్ దగ్గర కొద్ది మంది ముస్లింలు కూడా ఆయనకు శిష్యులయారు. ఎవరైనా రైలు ప్రయాణానికి టిక్కెట్టు కొనిస్తేనే రైలులో ప్రయాణం చేసేవాడు. చాలాసార్లు తన దగ్గర డబ్బులేక పస్తుండాల్సి వచ్చేది. మైసూరులో స్వామికి దివాను శేషాద్రి అయ్యర్ , మైసూరు మహారాజా వారితో పరిచయం ఏర్పడింది. పండితుల సభలో స్వామిజీ సంస్కృతం లో చేసిన ప్రసంగం మహారాజా వారిని ముగ్ధుల్ని చేసింది. భారతదేశం వివిధ మతాల, వివిధ తత్వాల సమ్మేళనం. పాశ్చాత్యులు విజ్ఞానశాస్త్రంలో మంచి పురోగతి సాధించారు. ఈ రెండు కలిస్తే మానవజాతి మంచి పురోగతిని సాధించగలదు. కాబట్టి నేను అమెరికా వెళ్ళి అక్కడ వేదాంతాన్ని వ్యాప్తి చెయ్యాలను కుంటున్నాను అని స్వామిజీ మైసూరు మహారాజాతో అన్నాడు. అయితే ఆ ఖర్చులన్నీ నేనే భరిస్తానన్నాడు. మాహారాజా. స్వామిజీ ఆయనకు కృతజ్ఞతలు తెలిపి సమయం వచ్చినపుడు తప్పకుండా ఆయన సహాయం తీసుకుంటానని చెప్పి సెలవు తీసుకున్నాడు. తరవాత స్వామిజీ భాస్కర సేతుపతి పరిపాలిస్తున్న రామనాడును సందర్శించాడు. అక్కడి రాజు స్వామిజీని మిక్కిలి గౌరవించాడు. మీరు అమెరికాలో జరగబోవు సర్వమత సమ్మేళనానికి తప్పకుండా హాజరవాలి. అందుకయ్యే ఖర్చంతా నేను భరిస్తాను అన్నాడు. దానిని గురించి తప్పకుండా ఆలోచిస్తానని ఆయనకు మాట ఇచ్చి అక్కడి నుంచి రామేశ్వరానికి వెళ్ళి చివరకు కన్యాకుమారి చేరుకున్నాడు. కొద్ది దూరం ఈదుకుంటూ వెళ్ళి ఒక రాయి మీద కూర్చున్నాడు. పాశ్చాత్య దేశాలకు వెళ్ళి అక్కడ భారతదేశపు ఆధ్యాత్మిక విలువల్ని వారికి వివరించడం తన ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నాడు. తరువాత స్వదేశానికి తిరిగి వచ్చి నిదురపోతున్న భారతజాతిని మేల్కొలపాలనుకున్నాడు. అతని ప్రయాణానికి ఖర్చుల నిమిత్తం దేశం నలుమూలల నుంచీ విరాళాలు వచ్చి పడ్డాయి. కానీ అతడు మాత్రం తన ప్రయాణానికి ఎంత కావాలో అంతే స్వీకరించాడు. మిగిలిన ధనాన్ని దాతలకు తిరిగి ఇచ్చివేశాడు. అతను ఎక్కిన నౌక బొంబాయి తీరం నుంచి 1893, మే 31వ తేదీన బయలు దేరింది. చికాగోలో ఆయన చేసిన ప్రసంగం తరవాతనే స్వామి గొప్పతనం ప్రపంచం గుర్తించింది.

### ఆధారాల్లుకుండానే బాబుపై కేసులు కోర్టుల్లోనూ రుజువయ్యింది టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజా

అమరావతి,యదార్థవాది: ఎలాంటి అధారాల్లేకుండానే చంద్రబాబుపై కేసులు పెట్టారని టీడీపీ సీనియర్ నేత అలపాటి రాజా అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... చంద్రబాబుపై పెట్టిన కేసుల్లో ఏ ఒక్కదాంట్లోనూ అధారాల్లేవని కోర్టులే స్పష్టం చేశాయన్నారు. వనరులెక్కడ ఉంటే అక్కడ వైసీపీ నేతలున్నారన్నారు. గాంధారి పుత్రుల్లాగా వైసీపీలో 150 మంది ఉన్నారని వ్యాఖ్యలు చేశారు. న్యాయశాస్త్రంలోని లోసుగులను అడ్డం పెట్టుకుని చంద్రబాబుపై కేసులు పెట్టారన్నారు. లేని ఇన్నర్ రింగ్ రోడ్డులో ఏదో అవినీతి జరిగిందని వేసిన కేసు చూసి న్యాయ నిపుణులు అశ్చర్యపోతున్నారని తెలిపారు.మద్యం అమ్మకాల్లో కిక్ బ్యాగ్స్ తీసుకుంటున్న చరిత్ర జగన్‌ది కాదా..? అని ప్రశ్నించారు. న్యాయస్థానాలు, న్యాయమూర్తుల మీద ఆరోపణలు గుప్పించింది సీఎం జగన్ కాదా అని నిలదీశారు. సీఎం జగన్ దోచుకుంటూ.. దాచుకుంటున్నారన్నారు. ఓ పక్క దోపిడీ చేస్తూ చంద్రబాబుపై కేసులు వేస్తున్నారన్నారు. బాబాయ్ హత్య కేసులో అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి సీబీఐ వస్తే అడ్డుకోలేదా అని అడిగారు. చంద్రబాబు తప్పు చేశాడని నిరూపించడం సీఎం జగన్ నాయన వల్లే కాలేదని.. 16 నెలలు జైల్లో ఉన్న సీఎం జగన్ వల్ల ఏమవుతుందని విమర్శించారు. జగన్ మనిషి పుట్టుక పుడితే తనపై ఉన్న కేసుల విచారణకు సహకరించి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలన్నారు. పెద్ద ఎత్తున కేసులున్నా.. కోర్టులకు వెళ్లకుండా జగన్ కాలయాపన చేస్తున్నారని అన్నారు. కోర్టుకెళ్లేందుకు సీఎం జగన్‌కు సమయమే లేదంట అంటూ మండిపడ్డారు. 16 నెలలు జైల్లో ఉన్న దొంగ జగన్ అని.. అక్రమ కేసులు వేస్తే దొర దొంగవడు.. దొంగ దొరవడని వ్యాఖ్యలు చేశారు. టీడీపీ నేతలపై పెట్టిన కేసుల్లో ఒక్క చోటైనా నిరూపించగలిగారా అని అలపాటి రాజా ప్రశ్నల వర్షం కురిపించారు.

# ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

### అలరించిన ముగ్గుల పోటీలు
### బహుమతులను అందజేసిన సామాజికవేత్త

నిర్మల్ యదార్థవాది:మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు విద్యార్థులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సామాజికవేత్త కే ప్రతాప్ రావు అధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన బాలికలకు హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సాగిన ఈ ముగ్గుల పోటీలలో పెద్ద సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొన్నారు. ముగ్గులకు జడ్జిలుగా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయునిలు వ్యవహరించారు. స్పెషల్ రంగోలి అవార్డులు అందుకున్న వారు అమూల్య శ్రావణి. జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికల పాఠశాలకు చెందిన హారిక సౌజన్య మొదటి బహుమతి పొందినరు. హంస వాహిని పాఠశాలకు చెందిన విద్య సానియా అలీషా మూడవ బహుమతి పొందారు. మిగతా వారికి సిల్వర్ మెడలను అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త కే ప్రతాప్ రావు మాట్లాడుతూ... విద్యార్థినీలలో సంక్రాంత్రి పండుగ విశిష్టత తెలియజేసేలా ఈ ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇందులో ఉర్దూ మీడియం విద్యార్థులు పాల్గొనడం పై సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయా పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# సీతకు ఆహ్వానం...



ముంబై, : ఉత్తర ప్రదేశ్ అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ఠాపనకు ముహూర్తం సమీపిస్తోంది. ఈ నెల22న మధ్యాహ్నం సరిగ్గా 12.20 గంటలకు శాస్త్రోక్తంగా ఆదిపురుషుడి ప్రతిష్ఠాపన కార్యక్రమం జరగనుంది. ఇందుకోసం శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ అధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాముడి ప్రతిష్ఠాపన వేడుకకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఇక ఈ మహోత్తరమైన కార్యక్రమాన్ని కళ్లారా వీక్షించేందుకు దేశ, విదేశాల్లోని ప్రముఖులకు ఆహ్వానాలు అందుతున్నాయి. ఇందులో పలువురు సినీ ప్రముఖులు కూడా ఉన్నారు. ఇప్పటికే రజనీకాంత్, పవన్ కల్యాణ్, చిరంజీవి, మితాబ్ బచ్చన్, అజయ్ దేవగన్ తదితర సినీ సెలబ్రిటీలకు ఆహ్వానాలు అందాయి. తాజాగా బాలీవుడ్ లవ్లీ కపుల్ అలియా భట్, రణ్ బీర్ కపూల్ దంపతులకు అయోధ్య రాముడి నుంచి పిలుపు వచ్చింది. ఆర్‌ఎస్‌ఎస్ నేతలు సునీల్ అంబేకర్, అఖిల్ భారతీయ, అజయ్ ముద్‌పే ప్రముఖ నిర్మాత మహవీర్ జైన్ అలియా, రణ్‌బీర్‌ల నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రికలు అందజేశారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు తరణ్ ఆదర్శ్. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. జనవరి 22న అయోధ్యలో రామమందిరం 'ప్రాణప్రతిష్ఠ' కోసం లక్ష మందికి పైగా భక్తులు వస్తారని అంచనా . సాంప్రదాయ నాగార శైలిలో నిర్మించిన రామాలయ సముదాయం 380 అడుగుల పొడవు, 161 అడుగుల ఎత్తులో ఉంటుందని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ గతంలో నివేదించారు. అలయంలోని ఒక్కో అంతస్తు 20 అడుగుల ఎత్తులో ఉంటుందని, మొత్తం 392 స్తంభాలు, 44 ద్వారాలు ఉంటాయని చంపత్ రాయ్ తెలిపారుఇక విదేశాల్లో తమ నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్న తర్వాత, రణబీర్ అలియా, తమకుమార్తె రాహా కపూర్‌తో కలిసి ముంబైకి తిరిగి వచ్చారు. అ తర్వాత రణబీర్ తల్లి, నటి నీతూ కపూర్ అలియా తండ్రి, చిత్రనిర్మాత మహేష్ భట్‌తో కలిసి యానిమల్ సక్సెస్ మీట్‌కు హాజరయ్యారు. రాజమౌళి తెరకెక్కించిన అర్‌అర్‌అర్ సినిమాలో అలియా భట్ సీత రోల్ పోషించిన సంగతి తెలిసిందే. ఇందులో ఆమె అభినయానికి మంచి మార్కులు పడ్డాయి.

# ప్రైవేటు బస్సుల్లో గంజాయి రవాణా

### పది మంది అరెస్టు

రాచకొండ, యదార్థవాది:రంగారెడ్డి జల్లా అబ్దుల్లాపూర్ మెట్టు వద్ద విజయవాడ జతీయ రహదారి పై ట్రావెల్స్ బస్సుల పై ఎక్సైజ్ అధికారులు దాడులు జరిపారు. మూడు బస్సుల్లో గంజాయి భారీగా పట్టుపడింది. గంజాయి తరలిస్తున్న 10మందిని అదుపులోకి తీసుకున్నారు. గంజాయి స్మగ్లర్లు ఏజెన్సి ఏరియాల నుండి బస్సుల ద్వారా నగరానికి గంజాయి తరలిస్తున్నారు.

కోల్‌కతా, : నరేంద్రుడి గొప్పతనాన్ని తెలుసుకోవడానికి రామకృష్ణులవారికి ఎంతో సమయం పట్టలేదు. కానీ నరేంద్రుడు మాత్రం అయనను పరీక్షించే వరకూ గురువుగా నిర్ణయించుకో కూడదని అకున్నాడు. భగవంతుని గురించి తెలుసుకోవాలంటే స్త్రీలని, ధనాన్ని, వ్యామోహాన్ని విడనాడాలని చెప్పేవాడు. నరేంద్రుడు నెమ్మదిగా ప్రాపంచిక సుఖాలపై వ్యామోహం తగ్గి సన్యాసం వైపు మొగ్గు చూపడం ప్రారంభించాడు. అది అతని తల్లిదండ్రులకు తెలియవచ్చింది. కలకత్తా కాళికాదేవి అలయంలో పూజారిగా ఉన్న రామకృష్ణ పరమహంసతో పరిచయం అతని జీవితానికి మలుపుగా మారింది. ఒకసారి నరేంద్రుడు తన మిత్రులతో కలిసి అయనను కలవడానికి దక్షిణెశ్వర్ వెళ్ళాడు. నరేంద్రుడు తనకు వచ్చిన సందేహాలన్నీ అనేక పండితుల ముందు వెలిబుచ్చేవాడు. వారంతా వాదనలలో అరితేరిన వారు. కానీ వారి వాదనలేవీ నరేంద్రుడిని సంతృప్తి పరచలేక పోయాయి. రామకృష్ణ పరమహంస తన శిష్యులతో పాటు కూర్చుని ఉన్నారు. భగవంతుని గురించిన సంభాషణలో మునిగిపోయి ఉన్నారు. నరేంద్రుడు తన స్నేహితులతో పాటు ఒక మూలన కూర్చుని వారి సంభాషణను అలకించసాగాడు. ఒక్కసారిగా రామకృష్ణ పరమహంస దృష్టి నరేంద్రుడి మీదకు మళ్ళింది. అయన మనసులో కొద్దిపాటి కల్లోలం మొదలైంది. అయన సంభ్రమానికి గురయ్యారు. ఏవేవో అలోచనలు అయనను చుట్టుముట్టాయి. పాతజ్ఞాపకాలేవో అయనను తట్టిలేపు తున్నట్లుగా ఉంది. కొద్ది సేపు అలాగే నిశ్చలంగా ఉన్నాడు. నరేంద్రుడు అకర్షణీయమైన రూపం, మెరుస్తున్న కళ్ళు అయనను అశ్చర్యానికి గురిచేశాయి. నువ్వు పాడగలవా? అని నరేంద్రుడిని ప్రశ్నించాడు. అప్పుడు నరేంద్రుడు తమ మృధు మధురమైన కంఠంతో రెండు బెంగాలీ పాటలు గానం చేశాడు. అయన అ పాటలు వినగానే అదోవిధమైన తాదాత్మ్యత లోకి వెళ్ళిపోయాడు. కొద్ది సేపటి తరువాత నరేంద్రుడిని తన గదికి తీసుకు వెళ్ళాడు. చిన్నగా నరేంద్రుడి భుజం మీద తట్టి, అయనతో ఇలా అన్నాడు. ఇంత అలస్యమైందేమి? ఇన్ని రోజులుగా నీ కోసం చూసిచూసి అలసి పోతున్నాను. నా అనుభావలన్నింటి నీ ఒక సరైన వ్యక్తితో పంచుకోవాలనుకున్నాను. నీవు సామాన్యుడవు కావు. సాక్షాత్తు భువికి దిగివచ్చిన దైవ స్వరూపుడవు. నీ గురించి నేనెంతగా తపించానో తెలుసా? అంటూ కళ్ళనీళ్ళ పర్యంతమయ్యాడు. అయన ప్రవర్తన నరేంద్రుడికి వింతగా తోచింది. అయనకు పిచ్చేమే అనుకున్నాడు. నీవు మళ్ళీ తిరిగి ఎప్పుడు తప్పించుకుందామా అని చూస్తున్న అభిప్రాయం ఏర్పరుచుకోకూడదు అని మనసులో అనుకున్నాడు నరేంద్రుడు. ఒక నెల రోజులు గడిచాయి. నరేంద్రుడు ఒక్కడే దక్షిణెశ్వర్ కు వెళ్ళాడు. రామకృష్ణులవారు మంచం మీద విశ్రాంతి తీసుకుంటున్నారు. నరేంద్రుని చూడగానే అయన చాలా సంతోషించారు. మంచం మీద కూర్చోమన్నారు. అలాగే ధ్యానంలోకి వెళ్ళి అయన కాలును నరేంద్రుడి ఒడిలో ఉంచారు. మరుక్షణం నరేంద్రుడికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. అయనకేదో అయిపోతున్నట్లుగా అనిపించసాగింది. రోజులు గడిచేకొద్దీ ఒకరి పట్ల మరొకరు అకర్షితులయ్యారు. ఒకరిని విడిచి మరొకరు ఉండలేని స్థితికి వచ్చారు. అలా రామకృష్ణుల వారు తన అధ్యాత్మిక శక్తులన్నింటినీ నరేంద్రుడికి ధారపోసాడు. అందుకే అయన మార్గంలోనే రామకృష్ణ మఠాలు నడుస్తున్నాయి.

## రెండు ఎమ్మెల్సీలకు నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి :** తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. గురువారం ఉదయం అసెంబ్లీ కార్యాలయం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీలకు విడివిడిగా నోటిఫికేషన్ జారీ అయ్యింది. నేటి నుంచి ఈనెల 18 వరకు నామినేషన్‌లకు గడువు. ఈనెల 22న నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. జనవరి 29న ఎన్నికలు జరుగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నిక జరుగనుంది. పోలింగ్ ముగిసిన తర్వాత అదే రోజు సాయంత్రం కౌంటింగ్.. ఫలితం వెలువడనుంది. కాగా.. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి కడియం శ్రీహరి, హుజూరాబాద్ నుంచి పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. దీంతో ఇద్దరు ఎమ్మెల్సీ స్థానాలకు రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ ఈ రెండు స్థానాలను గెల్చుకునే అవకాశం ఉంది. అయితే ఎవరిని పోటీలోకి దింపుతారన్నది చూడాలి. పలువురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. జగ్గారెడ్డి, షబ్బీర్ అలీ తదితరులు ప్రయత్నంలో ఉన్నారు.

లిగ్ లో ఆడేందుకే రాజీనామా చేశానని ప్రకటించారు. క్రికెట్ అడాలంటే రాజకీయ పార్టీలలో ఉండకూడదని కూడా రాయుడు ట్వీట్ చేయడంతో ఆ వాదనకు ఇక తెరపడింది. మళ్లీ తాజాగా జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను అంబటి రాయుడు కలవడంతో అయన రాజకీయాల్లో కొనసాగుతారని స్పష్టమవుతుంది. జనసేన కూడా బలమైన అభ్యర్థులను పార్టీలోకి చేర్చుకునే ప్రయత్నం చేస్తుంది. అందులో భాగంగానే రాయుడిని జనసేనలోకి చేర్చుకుని ఎన్నికల బరిలోకి దించాలని యోచిస్తుంది. రాయుడిని గుంటూరు నుంచే బరిలోకి దింపడంపై జనసేన సీరియస్ గా ఆలోచిస్తుంది. టీడీపీలో పొత్తులో భాగంగా కేవలం అసెంబ్లీ స్థానాలు మాత్రమే కాకుండా పార్లమెంటు స్థానాల్లోనూ బలమైన అభ్యర్థులను బరిలోకి దింపాలని అనుకుంటుంది. ఈ నేపథ్యంలోనే జనసేన అధినేత పవన్ కల్యాణ్ అంబటి రాయుడితో మూడు గంటల పాటు సమావేశమయ్యారని పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే రాయుడు పేరు గుంటూరు లేదా మచిలీపట్నం స్థానాలకు పరిశీలనలో ఉందని జనసేన పార్టీ నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. గుంటూరు, విజయవాడ పార్లమెంటు స్థానాలను సాధారణంగా కమ్మ సామాజికవర్గానికి చెందిన వారినే పోటీకి దింపుతారు. గుంటూరులో గల్లా జయదేవ్ రాజకీయాలకు దూరంగా ఉంటున్నప్పటికీ అక్కడి కంటే రాయుడికి మచిలీపట్నమే సేఫ్ అని చెబుతున్నారు. అక్కడ మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణను అసెంబ్లీకి పంపాలన్న ప్రతిపాదనను తెలుగుదేశం పార్టీ ముందు జనసేన అధినేత పవన్ కల్యాణ్ పెట్టే అవకాశముందని కూడా తెలుస్తోంది. దీనివల్ల మచిలీపట్నంలోని యువత మాత్రమే

## నేటి నుంచి పత్తి విక్రయాలు నిలిపివేత

ప్రజాక్రాంతి, పెద్దపల్లి ప్రతినిధి: నేటి నుంచి పత్తి విక్రయాలు నిలిపి వేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పృథ్వీ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రైతులు, మార్కెట్ వినియోగదారులు, వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేశారు. మళ్ళీ ఈ నెల 17 న బుధవారం అనగా నుంచి యథావిధిగా క్రయావిక్రయాలు ఉంటాయన్నారు. రైతులు పత్తి తేమ శాతం 12% వరకు ఉన్నవాటినే కొనుగోలు చేస్తారని, 12% దాటితే వాటిని కొనుగోలు చేయరని దీనికి రైతులు సహకరించాలని అయన కోరారు.



కాకుండా కొన్ని సామాజికవర్గాల ఓట్లు సాలిడ్ గా కూటమి అభ్యర్థులకు పడతాయని కూడా జనసేన టీడీపీ అధినేత చంద్రబాబుకు నచ్చ చెబుతుందంటున్నారుఅలాగే కర్నూలు నుంచి వైసీపీకి రాజీనామా చేసిన డాక్టర్ సంజీవ్ కుమార్ ను పార్టీలోకి తీసుకుని ఆ స్థానాన్ని కూడా రాయలసీమ నుంచి తమ ఖాతాలో వేసుకోవాలని జనసేన భావిస్తుంది. సంజీవ్ కుమార్ కూడా జనసేనలోకి వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారని సమాచారం. వైద్యుడిగా అయనకు ఉన్న మంచిపేరుతో పాటు చేనేత సామాజికవర్గం ఓట్లు ఆ పార్లమెంటు పరిధిలో అధికంగా ఉండటంతో కూటమికి కలసి వస్తుందని కూడా పవన్ భావిస్తున్నారు. మచిలీపట్నం, కర్నూలు, కాకినాడ పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసేందుకు పవన్ సిద్ధం చేసుకుంటున్నారు. అందుకు ధీటైన అభ్యర్థుల అన్వేషణలో ఉన్నారు. అందుకే అంబటి రాయుడిని పార్టీలోకి అహ్వానించారని సమాచారం. మచిలీపట్నం నియోజకవర్గం నుంచి అంబటి రాయుడు జనసేన తరుపున పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తుంది.

## గొంతులో ఇరుక్కున్న చికెన్ ముక్క

### ఊపిరాడక మరణించిన యువకుడు

**రంగారెడ్డి, యదార్థవాది ప్రతినిధి :** మృత్యువు ఎప్పుడు.. ఎవరికి.. ఏ రూపంలో వస్తుందో ఎవరూ ఊహించలేం. అలాంటి సంఘటనే రంగారెడ్డి జిల్లాలో బుధవారం రాత్రి జరిగింది. అప్పటివరకూ స్నేహితునితో సరదాగా పార్టీ చేసుకున్న ఆ వ్యక్తి ఒక్కసారిగా ఊపిరాడక మృతి చెందాడు. పార్టీలో తిన్న చికెన్ సదరు వ్యక్తి ప్రాణం తీసింది. ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన జితేంద్ర కుమార్ వర్మ, ధర్మేందర్ తివారీ గత కొంతకాలంగా రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో ఇల్లు అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నారు. వీరిద్దరూ బుధవారం రాత్రి దావత్ చేసుకున్నారు. చికెన్, పూరీ వండుకున్నారు. మద్యం సేవించి భోజనం చేస్తుండగా.. జితేంద్రకుమార్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఇది చూసిన ధర్మేందర్ కు ఏం జరిగిందో అర్థం కాలేదు. మద్యం ఎక్కువగా తాగి ఉంటాడని, అందుకే స్పృహ కోల్పోయి ఉంటాడని భావించాడు. కాసేపటి తర్వాత అనుమానంతో జితేందర్ శ్వాస తీసుకోవడం లేదని గ్రహించిన ధర్మేందర్ అతన్ని వెంటనే ఆస్పత్రికి తరలించాడు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించగా.. గొంతులో చికెన్ ముక్క ఇరుక్కోవడంతో జితేందర్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై ధర్మేందర్ తివారీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పశ్చిమ పార్టీల నేతల్లో గందరగోళం...

ఏలూరు, యదార్థవాది ప్రతినిధి : రాజకీయాలు నాకేమి కొత్త కాదు అంటున్నారు అక్కడ ఉన్న సీనియర్ పొలిటీషియన్. అయితే అయన అదమరిచి ఉంటే టికెట్ ఎగరేసుకుపోవటానికి సొంత అనుచరులే సిద్ధంగా ఉన్నారు. మరోవైపు పగలు కౌగిలించుకుంటూ రాత్రులు కత్తులు నూరుకుంటున్నట్లు ఉంది విపక్షాల పరిస్థితి. మొత్తంగా అధికార పార్టీ నేతలు టికెట్ ఎవరికి వస్తుందనే టెన్షన్ ఉంటే, విపక్ష నేతలు మాత్రం నాకు రాకపోయినా ఫర్వాలేదు అయనకు రాకూడదు అనుకుంటున్న పరిస్థితి కనిపిస్తుంది. ఈ గందరగోళం ఎక్కడ జరుగుతుందో తెలుసా ఏలూరులో.. ఇక్కడ రాజకీయాలకే రాజకీయం నేర్పగల ఉద్దండులు ఉన్నారు.ఏలూరు నియోజకవర్గంలో రాజకీయ పోరు ఏప్పుడు అధికార ప్రతిపక్షాల మధ్య నువ్వా నేనా అనే విధంగా సాగుతుంది. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే అళ్ల నానిని మార్చి కొత్త అభ్యర్థిని ఈసారి బరిలో నిలబెడతారనే ప్రచారం జరుగుతుంది. ప్రచారం ఎలా ఉన్నా సీఎం జగన్మోహన్ రెడ్డికి వీర విధేయుడు అళ్ల నాని. అయన కాదని వేరే వ్యక్తికి టికెట్టు ఇవ్వటం అంటే అదో మిరాకిల్ గానే స్థానికులు భావిస్తున్నారు. ఏలూరులో రెండున్నర లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. ముఖ్యంగా అందులో 60 వేలకు పైగా కాపు, తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన ఓట్లు ఉన్నాయి. గతంలో ఒకటి రెండు సార్లు మినహా ఏప్పుడు కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే ఎమ్మెల్యేగా గెలుస్తున్నారు.గత ఎన్నికల్లో ఎంతోమంది ఏలూరు టిక్కెట్టును అశించినప్పటికీ ఎమ్మెల్సీగా ఉన్న అళ్ళ నానికే సీఎం జగన్ టికెట్ ఇచ్చి బరిలోకి దించారు. అయితే ఇటీవల పలుచోట్ల వైసీపీ అభ్యర్థుల మార్పుకు రంగం సిద్ధం చేసింది. ఈ క్రమంలో ఇప్పటికే పలు నియోజకవర్ంగాల అభ్యర్థులకు మార్పులు చేర్పులు చేసి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే నానికి దీటుగా ప్రతిపక్షాలను ఎదుర్కొనే అంతస్థాయిలో ఉన్న అభ్యర్థులు ఉన్నారా అనే సందేహాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలోనే మాజీ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు ప్రముఖ పారిశ్రామికవేత్త మామిళ్ళపల్లి జయప్రకాష్ అలియాస్ జె పి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. అయితే జేపీ కూడా నాని అనుచరుడే కావడం విశేషం.అప్పటి నుంచి నానితో సన్నిహిత సంబంధాలు దెబ్బతిన్నాయని పలువురు భావిస్తున్నారు. ఇక మరో నేత ఏలూరు మాజీ ఏఎంసీ చైర్మన్ మంచం మై బాబు. ఈయన కూడా నానికి వీర విధేయుడు. అయితే ఈసారి వైసీపీ అధిష్టానం తనను మార్చే అలోచనలో ఉంటే టికెట్ మై బాబుకు ఇవ్వాలని నాని కోరుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. వైసీపీ అధికారంలోకి వచ్చాక జెపి తన శ్రీమతికి మేయర్ పదవి కోరినట్లు ప్రచారం జరుగింది. అది సాధ్యంకాకపోవటంతో నానికి జె జె పి కి మధ్య విభేదాలు వచ్చాయి. గతంలో ఒకటి రెండు సార్లు జెపి అలిగి నానికి దూరంగా ఉన్నారట. ఈ నేపథ్యంలోనే ఈసారి వీరిమధ్య గ్యాప్ బాగా పెరిగింది. అధిష్టానం దగ్గర జెపి తన పలుకుబడినంతా ఉపయోగిస్తున్నారట. ఇప్పటికిపుడు తన వెంట 6 నుంచి ఏడుగురు కార్పొరేటర్లు బయటకు వచ్చేసే విధంగా ఎత్తగడలు రూపొందించారని టాక్ వినిపిస్తుంది. తన కుటుంబ చరిత్ర , కాంగ్రెస్ నుంచి రాజకీయాల్లో తనకు వున్నా అనుభవం దృష్ట్యా పార్టీ టికెట్ తనకు ఇస్తుందని జెపి బాహాటంగానే అశిస్తున్నారు.అయితే ఇప్పటివరకు పోటీలో ఉంటానా లేదా అనే విషయంపై అళ్ల నాని స్పష్టత ఇవ్వకపోగా మౌనంగా వుండిపోయారు. అయితే తన మనుస్సులో ఏముందనేది బయటకు చెప్పకపోవటం అయనకు సహజంగా వున్నా లక్షణం. అత్యంత సన్నిహితంగా వుండే వారితో సైతం నాని ఒకటి, రెండు మాటలు మాట్లాడి విషయాన్ని తేల్చేస్తారు. యువజన కాంగ్రెస్ లీడర్ గా రాజకీయ ప్రస్తానం మొదలు పెట్టిన నాని ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు. తరువాత 2004 లో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో నాని తొలిసారి శాసన సభలో అడుగుపెట్టారు. 2009 లోనూ గెలిచిన అయన వైఎస్ మరణం తరువాత చివరిగా జగన్ నాయకత్వంలో వైసీపీలో చేరారు. 2014 లో టికెట్ లభించినా, తెలుగు దేశం పార్టీ అభ్యర్థి బడేటి బుజ్జి చేతిలో ఓడిపోయారు.2017 లో ఎమ్మెల్సీగా ఎన్నికైన అళ్ళ నాని ఆ పదవిలో ఉండగానే 2019లో తిరిగి అసెంబ్లీ కి పోటీ చేసి బుజ్జిపైనే గెలిచారు. సీఎం జగన్ తొలి కేబినెట్‌లో ఉపముఖ్యమంత్రిగా, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేశారు. రొటేషన్ కోసం మంత్రి పదవిని వదులుకోవలసిన సందర్భంలో నాని తీవ్రంగా మనస్థాపానికి గురైనట్లు చెబుతారు అయన సన్నిహితులు. చాలాకాలం బయటకు రాకపోవటం, కేవలం సమీక్షలకు పరిమితం కావటం, ఈలోగా మిగిలిన నేతలు అధిష్టానానికి లోకల్ విషయాలు చేరవేయడంలో విజయవంతం కావటంతో నానికి మైనస్‌గా మారిందట. ఇది తనకు వీరవిధేయులుగా వున్నవారు సైతం టికెట్ అశించే స్థాయికి చేరుకుందట. అయితే 2024 ఎన్నికల్లోనూ నేను బరిలో ఉంటానని నాని స్పష్టంగా తన అంతరంగికుల వద్ద చెబుతున్నారు. అయనే నిలబడితే కొందరు వెనక్కు తగ్గుతారు. కానీ అయన కాకుండా మరొకరు ఉంటే విపక్షంలోనూ నేతలు మరి పోటీలో వుండే అభ్యర్దుల పేర్లు మారిపోయేంతగా ఏలూరు రాజకీయంమారిపోతుంది అని ప్రచారం జరుగుతుంది.మరోవైపు పలు రకాల సందేహాలు పార్టీ శ్రేణుల్లో వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికలంటే ఒక్క అభ్యర్థి విషయమే కాదు అర్థికంగా వారి బలాబలాలను సైతం లెక్కలోకి తీసుకుంటారట. ఈ క్రమంలో జెపి అర్థికంగా కాస్త బలమైన వ్యక్తి కావడంతో అయనకే సైతం టిక్కెట్టు దక్కుతుందనే ప్రచారం కూడా జరుగుతుంది. అయితే నానినీ కాదని జెపికి టికెట్ ఇచ్చేందుకు వైసీపీ సిద్ధమైతే నాని ఖచ్చితంగా తన రాజనీతిని ప్రదర్శించకమన్నారు. తన అనుచరుల్లోనే ఒకరికి టికెట్ దక్కే విధంగా అయన వ్యవరిస్తారని చెప్పుకుంటున్నారు. ఇలాంటి వారిలో మంచెం మై బాబు పేరు ప్రచారంలో ఉంది. గతంలో ప్రజారాజ్యం లో మైబాబు చురుకుగా ఉన్నారు. వైఎస్ మరణం తరువాత నానితో పాటు పార్టీని విడి వైసీపీ లో చేరిపోయారు. అప్పటి కాంగ్రెస్ పెద్దలు మైబాబును బరిలో దింపేందుకు సైతం ప్రయత్నించారు. ఇలా తనకు ఉన్న బలం , పొలిటికల్ అనుభవంతో మై బాబు సైతం టికెట్ అశిస్తున్నా అది నాని కనుసన్నల్లో అయితేనే అవకాసం కనిపిస్తుంది. ఇక మరోవైపు 2019లో వైసీపీ టికెట్ మధ్యాహ్నపు బలరాం కుటుంభానికి దక్కుతుందని భావించారు. కానీ నాని పోటీ చేయటంతో బలరాం తన రాజకీయ గురువు కోటగిరి విద్యాధరరావు కుమారుడు శ్రీధర్ ముఖ్య అనుచరుడిగా ఉండిపోయారు. తరువాత ఏలూరు డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ పదవి దక్కినా ప్రస్తుతం అపదవిని మరొకరికి కట్టబెట్టడంతో బలరాం తీవ్ర అసంతృప్తి తో ఉన్నారు . అయన నానికి దూరంగా రాజకీయం నెరపుతున్న పరిస్థితి ఏలూరులో కనిపిస్తుంది.ఇక ఏలూరులో ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ సైతం బలంగా ఉంది. ఈసారి జనసేనతో పొత్తు వారికి బాగా కలిసొచ్చే అంశం. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే అళ్ల నాని టీడీపీ అభ్యర్థి బడేటి బుజ్జిపై కేవలం 4 వేల ఓట్ల మెజారిటీతోనే గెలుపొందారు. 2019 ఎన్నికల అనంతరం గుండెపోటుతో బడేటి బుజ్జి మరణించడంతో ఏలూరు టీడీపీ ఇన్‌చార్జిగా అయన సోదరుడు బడేటి చంటి బాధ్యతలు చేపట్టారు. పార్టీ కార్యక్రమాలు జోరుగా ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో చంటి సక్సెస్ అయ్యారు. అయితే ఈసారి టీడీపీకి ఇక్కడ కొత్త చిక్కు వచ్చి పడింది. టీడీపీ ? జనసేన పొత్తులో భాగంగా ఏలూరు టికెట్‌ను జనసేన కోరుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. అంతేకాక గత ఎన్నికల్లో సైతం టీడీపీ ఓటమికి ఏలూరులో జనసేనే ప్రధాన కారణం అని పలువురు అభిప్రాయపడుతున్నారు. 2019 ఎన్నికల్లో జనసేన అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు పోటీలో ఉండి సుమారు 16 వేల ఓట్ల పైగా రాబట్టారు. టీడీపీ ఓట్లే భారీగా చీలి జనసేనకు పడ్డాయని, దాంతోనే ఇక్కడ ఆ పార్టీ అభ్యర్థి ఓటమిపాలయ్యారని టాక్ ఉంది.అయితే ఇక్కడ కాపు సామాజిక వర్గం ప్రభావం ఎక్కువ ఉండడంతో మొదటి ప్రాధాన్యతగా ప్రధాన పార్టీలు కాపు సామాజిక నేతల వైపే మొగ్గు చూపుతున్నారు. ఎందుకంటే అటు వైసిపి నుంచి ఎమ్మెల్యే అళ్ల నాని, జయప్రకాష్, మై బాబు , బలరాం అదేవిధంగా టీడీపీ ఇంచార్జ్ చంటి కాపు సామాజిక వర్గానికి చెందిన నేతలు. జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన నేత. అంతేకాకుండా కార్మిక నాయకుడు కావడం అయనకు కలిసి వచ్చే అంశం. దాంతో ఇక్కడ రాజకీయం రసపట్టుగా మారింది. టీడీపీ జనసేన మధ్య ప్రస్తుత పరిస్థితి కాపు వర్సెస్ తూర్పు కాపుగా మారిపోయింది. జనసేన సైతం ఏలూరు టికెట్‌ను అశిస్తుంది. పొత్తులో భాగంగా జనసేనకు ఏలూరు టికెట్ ఇస్తే తప్పకుండా గెలిచి తీరుతామని జనసేన నేతలు భావిస్తున్నారు. అయితే టీడీపీ సైతం టికెట్టు వదులుకోవడానికి సిద్ధంగా లేదనే టాక్ వినిపిస్తోంది. జనసేన సపోర్ట్‌తో టికెట్‌ను టీడీపీకి ఇస్తే భారీ మెజారిటీతో గెలిచి తీరుతామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బహిరంగంగా కాకపోయినా ఇక్కడ టీడీపీ ? జనసేనకు మధ్య అంతర్గతంగా టికెట్ వార్ నడుస్తుందట. ఎవరి ప్రయత్నాల్లో వారు జోరుగా పావులు కదుపుతున్నారట. ఏది ఏమైనా సరే ఫైనల్ గా అధిష్టాన నిర్ణయమే శిరోధార్యంగా భావించే అవకాశం ఉందని పలువురు నేతలు భావిస్తున్నారు.అయితే ఏలూరులో నువ్వా నేనా అనే ఎన్నికలు జరగనున్నాయి.. అధిష్టానం ఫోకస్ అంతా కాపు సామాజిక ఓటర్ల పైనే దృష్టి సారిస్తున్నారు. మెజారిటీ ఓట్లు అ సామాజిక వర్గానికి ఉండడంతో వారిని తమ పార్టీల వైపు అకర్షించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే వైసీపీలో ఉన్న అంతర్గత వర్గ పోరు నేపథ్యంలో నానికి టికెట్ ఇస్తే పూర్తిగా అసమ్మతి నేతలు పూర్తిగా సహకరిస్తారా?? లేక నాని అనుచరుడైన మై బాబు కి టికెట్ కేటాయిస్తే పరిస్థితి ఏంటి..? ఇప్పటికే వైసీపీకి చెందిన పలువురు అశావాహులు ఇతర పార్టీ నేతలతో టచ్ లో ఉన్నారని ప్రచారం నేపథ్యంలో ఎంతవరకు వైసీపీ విన్ అయ్యే అవకాశాలు ఉన్నాయో అర్థం కాని పరిస్థితి. ఇక జెపికి వైసిపి టికెట్ కేటాయిస్తే నాని వర్గం పూర్తిస్థాయిలో అయనకు సహకరించే అవకాశం లేదని బహిరంగంగానే ప్రచారం జరుగుతుంది. ఇక టీడీపీ జనసేన విషయానికి వస్తే.. ఎవరికివారు టికెట్టు దక్కించుకునే ప్రయత్నాల్లో ఉండి.. మరోపక్క అధిష్టానం నిర్ణయమే శిరోధారిమంటు తీరా పొత్తులో టీడీపీకి టికెట్ ఇస్తే జనసేన పూర్తి సహకారాలు అందిస్తుందా..? లేక జనసేనకే టికెట్ కేటాయిస్తే టిడిపి నేతలు జనసేనతో కలిసి వారి గెలుపునకు ఎంతవరకు సహకరిస్తారనేది నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాశంగా మారింది. ప్రస్తుతం అయితే ఏలూరులో అధికార ప్రతిపక్ష పార్టీలలో గజిబిజి గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయని స్పష్టమవుతుంది.

ఏడు నెలల ముందే ఖరారు చేశారు. అసెంబ్లీ, లోకసభ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ ఉన్నతాధికారుల సూచన మేరకు తేదీలను ముందుగానే ప్రనకటించారు. గత అనుభవాల దృష్ట్యా ఈసారి జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసింది. మేడారం మహాజాతర తేదీల ఖరారు కోసం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ఉపాధ్యక్షుడు కాక సారయ్య, ప్రధాన కార్యదర్శి చందా గోపాల్, పూజారులు సిద్దబోయిన మునేందర్, సిద్దబోయిన మహేశ్, లక్ష్మణ్‌రావు, కాక వెంకటేశ్వర్లు, కాక భుజంగరావు, చందా రఘుపతి, కొక్కెర కృష్ణయ్య, కొక్కెర రమేశ్, భోజారావు, జనార్దన్, అరుణ్‌కుమార్‌లు సమావేశం అయ్యారు. మహా జాతర తేదీలను ప్రకటించే ముందు పూజారులు అనవాయితీ ప్రకారం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాజాతర విజయవంతంగా సాగాలని అమ్మవార్లను వేడుకున్నారు.

జాతర తేదీలు ఇవే..: ఫిబ్రవరి 21 : మాఘశుద్ధ ద్వాదశి బుధవారం సాయంత్రం గద్దెల మీదకు సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల రాక, ఫిబ్రవరి 22 : చిలకలగుట్ట నుంచి సమ్మక్క దేవత రాక. ఫిబ్రవరి 23 : సమ్మక్క?సారలమ్మ అమ్మవార్లకు మొక్కుల సమర్పణ. ఫిబ్రవరి 24 : మాఘశుద్ధ పౌర్ణమి శనివారం అమ్మవార్ల వన ప్రవేశంతో మహా జాతర ముగింపు. ఫిబ్రవరి 28 : మాఘశుద్ధ బహుళ పంచమి బుధవారం రోజు తిరుగువారం పండుగ నిర్వహిస్తారు

ను ఎగురవేస్తుంటారు. ఇదంతా ఒకవైపు ఉంటే పండుగ వేళ ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వినోదం కాస్తా విషాదంగా మారే ప్రమాదం ఉంది. ముఖ్యంగా విద్యుత్ తీగలకు చిక్కుకున్న పతంగు లను తీయబోయి విద్యుదాఘాతానికి గురవుతుంటారు. ఎత్తయిన భవనాలపైకి ఎక్కి కిందపడుతుంటారు. గతంలో ఇలాంటి సంఘటన లు జరిగి చిన్న పిల్లలు ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారు. ఇలాంటి ఘటనలు కుటుంబాలలో విషాదం నింపుతాయి. అందుకే గాలిపటాలు ఎగురవేసే సమయంలో పిల్లలపై పెద్దల పర్యవేక్షణ తప్పక ఉండాలి.

భవనాలపై వద్దు మైదానాలే మేలు.. నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో పిల్లలు ఇళ్లపైన ఎక్కువగా పతంగులను ఎగురవేస్తుంటారు. పట్టణ ప్రాంతాలలో మైదానాలు దూరంగా ఉంటాయి కాబటి పిల్లలు భవనాలను ఎక్కి పతంగులు ఎగురవేస్తుంటారు. భవనాలకు పిట్ట గోడలు లేకపోవడం, ఉన్నా తక్కువ ఎత్తులో ఉండడంతో ఎగురవేసే ఆనందంలో ఇవేవి చూసుకోకుండా కిందపడే అవకాశం ఉంటుంది. కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకుని పతంగులను ఎగురవేయాలి. రహదారులపై ఎగురవేస్తూ వాహ నాల కిందపడే ప్రమాదం ఉన్నది. రోడ్లు ఖాళీగా ఉన్నా సరే అక్కడ పతంగులను ఎగురవేయవద్దు.

తెగిన గాలిపటం కోసం వెనుకా ముందు చూసుకోకుండా పరుగెత్త

అరు బయట, మైదాన ప్రాంతాల్లోనే ఎగురవేయాలి. పిట్ట గోడల ఎత్తు ఎక్కువగా ఉన్న భవనాలపై ఎగురవేయవచ్చు. ఆ పిల్లలను పెద్దలు ఓ కంట కనిపెడుతూ ఉండాలి.

విద్యుత్ కాటేస్తుంది జాగ్రత్త: విద్యుత్ స్తంభాలకు ఇరుక్కున్న, తెగిన మాంజాలు, పతంగులను చేతితో, ఇనుప చువ్వలతో లాగవద్దు. విద్యుదాఘాతానికి గురయ్యే అవకాశం ఉంది. విద్యుత్ తీగలపై పడిన దారాలు పట్టుకుని లాగొద్దు. ఇలా చేయడంతో విద్యుత్ సరఫరా జరుగుతున్న తీగలు ఒకదానికొకటి తాకి షార్ట్ సర్క్యూట్ అవుతుంది. పతంగులు ఎగురవేసే ముందు మెటాలిక్ దారాలను ఎలాంటి పరిస్థితుల్లో ఉపయోగించవద్దు. విద్యుత్ తీగలకు తగిలినప్పుడు షాక్ కొట్టే అవకాశం ఉంది. లైన్లు సైతం తెగిపడే ప్రమాదం ఉంది. విద్యుత్ స్తంభాలు, తీగలు, చెట్లకు గాలి పటాలు తగిలి చిక్కుకుంటే వాటిని తీయడానికి ప్రయత్నించరాదు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. పతంగి ఎగురవేయడానికి వినియోగించే నిషేధిత మాంజా ప్రమాదకరంగా మారుతుంది. ఎగురవేసే వారి చేతి వేళ్లు తెగుతుంటాయి. పైగా రహదారులపై వెళ్తున్న వారి మెడకు బిగుసుపోవడంతో గొంతు దగ్గర గాయాలయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి పతంగులకు నిషేధిత మాంజాను ఉపయోగించరాదు.

# తగ్గనున్న జిల్లాలు..

హైదరాబాద్,యదార్థవాది ప్రతినిధి : తెలంగాణలో మళ్లీ జిల్లాల పునర్‌వ్యవస్థీకరణ అంశం తెరపైకి వచ్చింది. గత బీఆర్‌ఎస్ సర్కార్ రాజకీయ అవసరాల కోసం పది జిల్లాలో ఏర్పడిన తెలంగాణలో పాత జిల్లాలను చలువలు పలువలుగా చీల్చేసింది. పదికి అదనంగా 23 జిల్లాలు.. మొత్తం 33 జిల్లాలుగా మార్చేసింది. ఇక రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటు కూడా అస్తవ్యస్తంగా జరిగింది. పదేళ్ల తర్వాత తెలంగాణలో తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై సమీక్ష చేయాలని భావిస్తోంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిషన్ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటలో జరిగిన లోపాలను సవరించి శాస్త్రీయంగా, పాలనా యోగ్యంగా జిల్లాలను విభజించాలని భావిస్తోంది. తెలంగాణను పదేళ్లు పాటించిన బీఆర్‌ఎస్ సర్కార్ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చేపట్టింది. పాత 10 జిల్లాలను ఇష్టానుసారంగా అశాస్త్రీయంగా విభజించింది. కొడుకు కోసం ఒక జిల్లా.. బిడ్డ కోసం మరో జిల్లా.. తన లక్కీ నంబర్ కలిసి వచ్చేలా ఇంకో జిల్లా.. రాజకీయ అవసరాల కోసం కొన్ని.. ప్రతిపక్షాలను బలహీన పర్చేందుకు కొన్ని జిల్లాలు ఏర్పాటు చేశారు. వాస్తవానికి తెలంగాణలో అప్పటి వరకు 10 నుంచి 15 జిల్లాల డిమాండ్ మాత్రమే ఉంది. కానీ, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్? ఏళ్లుగా డిమాండ్ ఉన్న జిల్లాలతోపాటు.. తన రాజకీయ అవసరాలు, ఇతర కారణాలతో మరో ఎనిమిది జిల్లాలు కొత్తగా ఏర్పాటు చేశారు. ఇక జిల్లాలతోపాటు రెవెన్యూ డివిజన్లు, మండలాలను కూడా అశాస్త్రీయంగా విభజించారు. డిమండ్ లేకపోయినా కేవలం రాజకీయ అవసరాల కోసమే మండలాలను ఏర్పాటు చేశారు. తెలంగాణలో మొదట 37 రెవెన్యూ డివిజన్లు ఉండగా వాటిని 74కు పెంచారు. క మండలాలు 464 ఉండగా, వాటిని 607కు పెంచేశారు. నాలుగైదు గ్రామాలను కలిపి కూడా ఒక మండలం ఏర్పాటు చేసేశారు. ఇక జిల్లాల విషయానికి వచ్చేసరికి ఒకటిన్నర, రెండు నియోజకవర్గాలను కలిపి జిల్లాలు ఏర్పాటు చేశారు. ఇక తెలంగాణలో ఇన్‌చార్జి మంత్రుల వ్యవస్థను కూడా కేసీఆర్ సర్కార్ నిర్వీర్యం చేసింది. ఇద్దరు ఎమ్మెల్యేలకు ఒక జిల్లా అన్నట్లుగా జిల్లాలను విభజించిన కేసీఆర్ జిల్లా పరిషత్ మీటింగులు జరిగినా, జిల్లా సమీక్ష సమావేశాలు జరిగినా వాటికి ప్రాధాన్యం లేకుండా చేశారు. అసెంబ్లీ నియోజకవర్గాలు కూడా రెండు మూడు జిల్లాల్లో కలిపి ఉండడంతో ఎమ్మెల్యే కూడా రెండు మూడు జిల్లాల్లో జరిగే సమావేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇక మండలాలు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసినా వాటికి సరిపడా భవనాలు లేవు, పాత భవనాల్లో, అద్దె భవనాలతో నెట్టుకొస్తున్నారు. సిబ్బంది అంతంతే. వీటిపై దృష్టిపెట్టిన కాంగ్రెస్ సర్కార్.. శాస్త్రీయంగా జిల్లాలను పునర్‌వ్యవస్థీకరించేందుకు సిద్ధమవుతోంది. పది జిల్లాల తెలంగాణను సీఎం కేసీఆర్ లక్కీ నంబర్ 6 వచ్చేలా 33 జిల్లాలుగా మార్చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్ శాస్త్రీయంగా పాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చేసే పునర్ వ్యవస్థీకరణలో ఎన్ని జిల్లాలు ఎగిరిపోతాయో.. మొత్తంగా ఎన్ని జిల్లాలు ఉంటాయి అన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఏపీలో మాదిరిగా పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా మార్చుతారా లేక మరేదైనా విధానాన్ని ప్రామాణికంగా తీసుకుని జిల్లాలను పునర్ వ్యవస్థీకరిస్తారా అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ అయింది.

# గ్యారంటీల స్టేటస్ చెక్ ఇలా

హైదరాబాద్,యదార్థవాది ప్రతినిధి : తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఆ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన అరు గ్యారంటీ హామీలు దోహదం చేశాయి. మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందరిమ్మ ఇళు, రైతు భరోసా, చేయూత, యువవికాసం పేరుతో నాడు టీపీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్‌రెడ్డి హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రకటించారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనతో విసిగిపోయి ఉన్న తెలంగాణ ప్రజలకు అరు గ్యారంటీలు ఆశాదీపంలా కనిపించాయి. ఇంకేముంది.. బీఆర్‌ఎస్‌ను గద్దె దించి.. కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చారు. డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. సీఎంగా రేవంత్ బాధ్యతలు చేపట్టారు. దీంతో ఎన్నికల ముందు ఇచ్చిన గ్యారెంటీల అమలుపై కసరత్తు ప్రారంభించింది. డిసెంబర్ 9న ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించారు. ఈ క్రమంలో మరో ఐదు గ్యారంటీల అమలుకు డిసెంబర్ 28న రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజల వద్ద నుంచి ఐదు గ్యారంటీలకు దరఖాస్తులు స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా 1.25 కోట?ల దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఐదు గ్యారంటీలకు సుమారు కోటి దరఖాస్తులు రాగా, మరో 25 లక్షల దరఖాస్తులు గ్యాంరటీల్లో లేని సమస్యలపై వచ్చాయని ప్రభుత్వం ప్రకటించింది. ఈ దరఖాస్తులను అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. జనవరి 17 నాటికి ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో రాత్రి, పగలు తేడా లేకుండా అధికారులు ఆన్‌లైన్ నమోదు విధులు నిర్వర్తిస్తున్నారు. ఐదు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకున్న వారంతా తమ దరఖాస్తు అప్రూవ్ అయిందా, రిజక్ట్ అయిందా తెలియక టెన్షన్ పడుతుంటారు. చాలా మంది ఈ సందేహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో అప్లికేషన్ స్టేటస్ తెలుసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించింది. ఇందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందిస్తోంది. అభయహస్తం పథకం కింద దరఖాస్తులు ఇచ్చిన వారంతా తమకు ప్రజాపాలన కార్యక్రమంలో ఇచ్చిన రశీదు పత్రంలోని దరఖాస్తు నంబర్ నోయువర్ అప్లికేషన్ స్టేటస్ వెబ్‌సైట్‌లో ఎంటర్ చేసి అప్లికేషన్ స్టేటస్ చెక్ చేసుకుంటే సరిపోతుంది. తర్వాత వ్యూ స్టేటస్ క్లిక్ చేయాలి. వెంటనే దరఖాస్తు అప్రూవ్ అయిందా లేక రిజక్ట్ అయిందా అనే తెలిసిపోతుంది.

# వైసిపిలో సీట్ల మార్పిడి కలకలం



## పలుచోట్ల అభ్యర్థుల మార్పు
## గెలెపే లక్ష్యంగా జగన్ కఠిన నిర్ణయం

అమరావతి, యదార్థవాది ప్రతినిధి : ఏపీ రాజకీయాల్లో సంచలనం రేపుతున్న అధికారపార్టీ మార్పులు చేర్పుల అంశం తుది అంకానికి చేరుకుంది. సిట్టింగ్‌లకు దాదాపు పలుచోట్ల టిక్కెట్ నిరాకరణ జరుగుతోంది. నిర్మొహమా టంగా టిక్కెట్ లేదని చెప్పేస్తున్నారు. పలువురు ఎంపిలకు, ఎమ్మెల్యేలకు టిక్కెట్లు లేవని చెప్పడంతో పాటు పలువురి స్థానాలను మార్చేస్తున్నారు. ఈలోపు ఎమ్మెల్యేలు, మంత్రులు, మాజీ మంత్రులు.. సీఎం ఆఫీసుకు క్యూ కడుతున్నారు. ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ మార్పులు చేర్పుల విషయంలో వైసీపీ మరింత దూకుడుగా ముందుకెళ్తోంది. ఇప్పటికే రెండు విడతల్లో 40 మంది దాకా ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చిన అధికార పార్టీ.. 29మందితో మరో జాబితాను విడుదల చేయనుంది. దీనిపై పలువురు నేతలతో చర్చించిన సీఎం జగన్.. భారీ కసరత్తే చేసినట్టు తెలుస్తోంది. క్యాంప్ ఆఫీసుకు నేతలు క్యూ కట్టారు. ఈ లిస్టులో మంత్రులు బొత్స, బుగ్గన, జయరాం.. ఎంపీలు సత్యవతి, గోరంట్ల మాధవ్ ఉన్నారు. తోట త్రిమూర్తులు, ద్వారంపూడి, అయోధ్యరామిరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, తెల్లం బాలరాజు కూడా ముఖ్యమంత్రిని కలిశారు. అధిష్ఠానం నిర్ణయంపై కొందరు విధేయత ప్రకటిస్తుంటే.. మరికొందరు తమదారి తాము చూసుకుంటు న్నారు. ఇటీవల వైసీపీ అధిష్ఠానంపై ధిక్కార స్వరం వినిపించిన కాపు రామచంద్రారెడ్డి.. మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత రఘువీరారెడ్డిని కలిశారు. ఈసారి ఇండిపెండెంట్‌గా బరిలో ఉంటానని స్పష్టం చేశారు. ఇక, నిన్నటికి నిన్న సంచలన వ్యాఖ్యలతో దుమారం రేపిన శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి.. సడెన్‌గా స్వరం మార్చారు. తాను జగన్‌ను ఒక్క మాటా అనలేదనీ.. కేవలం అధికారుల తీరుపైనే తాను మాట్లాడానని చెప్పుకొచ్చారు. అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యమని ఎంపీలు గోరంట్ల మాధవ్, నందిగం సురేష్ అంటున్నారు. అటు రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపైనా వైసీపీ కసరత్తు పూర్తయినట్టు తెలుస్తోంది. ముగ్గురు సభ్యులను దాదాపు ఖరారు చేసిన వైసీపీ.. ఓసీ వర్గానికి చెందిన వైవీ సుబ్బారెడ్డి, ఎస్సీ సామాజికవర్గానికి చెందిన గొల్ల బాబురావు, బలిజ వర్గానికి చెందిన జంగాలపల్లి శ్రీనివాస్‌ని ఎంపిక చేసింది. అయితే రాబోయే జాబితాలో ఎవరి పేర్లు ఉంటాయి? ఎవరి పేర్లు పోతాయన్నది ఉత్కంఠ కొనసాగుతోంది.

# సేంద్రియ సాగు దిగుబడులు బాగు



## రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి
## క్రిమి సంహారక మందులతో క్షీణిస్తున్న భూసారం
## యాజమాన్య పద్ధతులు పాటించాలి
## వ్యవసాయ శాఖ నిపుణుల సూచనలు

ఇబ్రహీంపట్నం, యదార్థవాది ప్రతినిధి : రైతులు పంటల సాగులో సేంద్రియ ఎరువుల వాడకం ద్వారానే అధిక దిగుబడులు సాధించవచ్చని పలువురు వ్యవసాయ శాఖ నిపుణులు సూచిస్తున్నారు. నేడు రైతులు సేంద్రియ ఎరువుల వాడకం తగ్గించి రసాయన ఎరువులపై దృష్టి సారించడంతో మానవులతో పాటు మూగజీవాలు కూడా ఈ అహారాన్ని తిని అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని తెలియజేస్తు న్నారు. రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనల మేరకు రసాయన ఎరువులను పూర్తిగా మరిచిపోయి సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి సారిస్తే ఎంతో మేలు కలుగుతుందని పలువురు అధికారులు సూచిస్తున్నారు. నేడు విచ్చలవిడిగా వెలసిన ప్రైవేట్ రసాయన ఎరువుల దుకాణాల యజమానులను ఆశ్రయించి రైతులు వారు ఇచ్చిన మందులను ఇష్టానుసారంగా పిచికారీ చేస్తున్నారు. దీంతో భూసారం తగ్గే ప్రమాదం పొంచి ఉండడంతో రైతులందరూ సేంద్రియ ఎరువులను అధికంగా వాడాలని సూచిస్తున్నారు.


రసాయన ఎరువుల వాడకంతో...: రసాయన ఎరువుల వాడకంతో వాటి అవశేషాలు బియ్యపు గింజల్లో దాగి ఉంటున్నాయి. వాటిని తినడంతో కిడ్నీ, జీర్ణ వ్యవస్థలపై ప్రభావం పడుతున్నది. పొలం ఒడ్డు వరాలపై పెరిగిన పచ్చగడ్డి కూడా విషపూరితమవుతుండడంతో ఆ గడ్డిని మేయడంతో మూగజీవాలు కూడా అనారోగ్యానికి గురవుతున్నాయి. పంటల సాగులో వివిధ రకాల చీడపీడలను నివారించేందుకు మోనోక్రోజోఫాస్, ట్రైకోడెర్మా విరిడే, ట్రైక్లోరోపాస్ తదితర అతి ప్రమాదకరమైన పురుగు మందులను వాడడంతో భూసారం పూర్తిగా తగ్గిపోతుంది. రైతులు పంట కోసిన వెంటనే దుక్కులు దున్ని సేంద్రియ ఎరువులను వేయాలి. తిరిగి దుక్కులు దున్నించడం ద్వారా అనంతరం వేసే పంటలకు మంచి దిగుబడి వచ్చే అవకాశమున్నది. నేడు రైతులు పంటలు సాగుచేసిన తర్వాత పంటలకు సోకిన చీడపీడలను నివారించేందుకు ఇష్టానుసారంగా రసాయన ఎరువులు వాడడంతో భూములు కోతకు గురవుతున్నాయి. అయా ప్రాంతాల రైతులకు ఈ విషయమై పూర్తిగా అవగాహన లేకపోవడంతో విచ్చలవిడిగా రసాయన ఎరువులు వినియోగిస్తు న్నారు. రసాయ ఎరువుల వినియోగాన్ని తగ్గించడానికి వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నా ప్రయోజనం కనిపించడం లేదు. రసాయన ఎరువుల స్థానంలో వర్మీ కంపోస్టు, అవుపేడ, కోడి ఎరువుతో పాటు ఇతర సేంద్రియ ఎరువులతో పాటు కషాయాలను వినియోగించాలని వ్యవసాయ శాఖ నిపుణులు సూచిస్తున్నారు.

# సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి

ఆదిలాబాద్, : తెలంగాణలో 40 నుంచి 50లక్షల జనాభా కలిగి ఉన్న గోర్ బంజారాల ఆరాధ్య దైవం క్రాంతి కారి సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15వ తేదీన సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని గోర్ బంజారాలు కోరారు. ఈ మేరకు గురువారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ రోజును సాధారణ సెలవు దినంగా ప్రకటించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఆందోళనలు, రాస్తారోకోలు, ముట్టడి లాంటి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని గత ప్రభుత్వాలను డిమాండ్ చేసినా ఫలితం లేదని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అయినా తమ విన్నపాన్ని ఆలకించి తగు చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు.

# రామానంద ప్రభుజీకి అందిన అయోధ్య ఆహ్వాన పత్రిక

యాదాద్రి భువనగిరి: శ్రీరామ జన్మభూమి అయోధ్యలోని శ్రీ బాలరాముని ప్రాణ ప్రతిష్ట కు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఒక్కరికీ మాత్రమే ఆహ్వానం అందింది. యాదాద్రి జిల్లా బొమ్మలరామారం మండలం పెద్దపర్వతాపుర. గ్రామంలోని సాయిదత్త పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వామి శ్రీ రామానంద ప్రభుజి కి ఈ ఆహ్వాన పత్రికను శ్రీ రామ తీర్థ క్షేత్ర ప్రాంత ప్రతినిధి తోట భాను, జిల్లా ప్రతినిధి చామ రవీందర్,అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..గత 500 సంవత్సరాల నుంచి అయోధ్య రామ మందిరం కోసం ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారు కానీ, ఎక్కడ కూడా హిందువులు వెనకడుగు వేయలేదన్నారు. ఇప్పుడు హిందువుల కలలు సాకారమయ్యాయన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి తమ ఒక్కరికే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్టలలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతమన్నారు. ఈనెల 22న శ్రీ బాల రామ ప్రతిష్ట లో పాల్గొని భారత దేశంలోనీ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని శ్రీరామరాజ్యం కావాలన్నారు. దేశంలో మన సంస్కృతిని సాంప్రదాయాలను సత్యములను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం మండలం సంయోజక్ బొమ్మ కంటి మల్లేష్, సహాయ సంయోజక్ కాటం ఐలేశ్,తాదురి రాజు, ప్రజా ప్రతినిధులు , శ్రీరామ భక్తులు పాల్గొన్నారు



'సలార్' సీజ్ ఫైర్ 1000 కోట్ల వసూళ్ల టార్గెట్ తో రిలీజ్ అయింది. ప్రభాస్ పాన్ ఇండియా క్రేజ్...ప్రశాంత్ నీల్ కేజీఎఫ్ ఇమేజ్ నేపథ్యంలో మొదటి భాగంతోనే సలార్ 1000 కోట్లు రాబడుతుందని అంచనా వేసారు. కానీ బాక్సాఫీస్ వద్ద ఆ లెక్క తప్పింది. 700 కోట్ల వసూళ్లతోనే సరిపోట్టుకోవాల్సి వచ్చింది. అందులోనూ వాస్తవం ఎంత? అన్నది తెలియాల్సి ఉంది. అయితే ఈసినిమాపై నెగిటివ్ రిపోర్ట్ కూడా ఉంది. స్టోరీ ఏంటి? అన్నది అర్ధం కాలేదని...స్టోరీ ముందుగానే రివీల్ చేస్తే బాగుండేదని కొంత మంది అభిప్రాయ పడ్డారు.అలాగే ప్రభాస్ పాత్రలోయాక్షన్‌ని పెద్దగా హైలైట్ చేయలేదు. ఇలా కొన్ని రకాల విమర్శలు తెరపైకి వచ్చాయి. ఇదంతా ఒక ఎత్తైతే...రిలీజ్ కి ముందు పెద్దగా ప్రచారం చేయకపోవడం కూడా సినిమాకి మైనస్ గా మారిందన్నది మరికొంత మంది అభిప్రాయం. కేవలం ప్రచార చిత్రాలతో సరిపెట్టారు తప్ప ఇలాంటి ఈవెంట్లు లేకుండానే రిలీజ్ చేసారు. ఒకటి..రెండు ఇంటర్వ్యూలు తప్పితే ప్రచారం పరంగా దేశవ్యాప్తంగా ఒక్కచోట కూడా ఈవెంట్ నిర్వహించలేదు. అదీ కూడా సినిమా వసూళ్లపై ప్రతికూల ప్రభావం చూపించిందని వినిపిస్తుంది. ఈ సినిమా హిందీ వసూళ్లు వీక్ గానే ఉన్నాయి. 'డంకీ 'సినిమాకి నెగిటివ్ రిపోర్ట్ వచ్చినా వసూళ్లు ఏమంత మెరుగవ్వలేదు. ఆ రకంగా చిత్ర యూనిట్ సీజ్ ఫైర్ విషయంలో చిన్నపాటి తప్పిదాలు చేసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే సలార్ -2 విషయంలో ఆ తప్పిదాలు మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్త పడే అవకాశం ఉంది. అలా చేస్తేనే బాక్సాఫీస్ వద్ద కొన్ని లెక్కలు సరితూగడానికి అవకాశం ఉంటుంది. అసలైన యాక్షన్ రెండవ భాగంలో ఉంటుందని తెలుస్తోంది. అందుకు తగ్గట్టు సినిమాని జనాల్లోకి తీసుకెళ్లాలి. నెగిటివ్ రిపోర్ట్ ఎక్కడ వచ్చిందో? అది సరిదిద్దుకోవాలి. లేదంటే నష్టం ఊహించని విధంగా ఉండనూ ఉండొచ్చు. అందుకే కల్కి 2898 విషయంలో నాగ్ అశ్విన్ అన్నిరకాల జాగ్రత్తలతో సినిమా ప్రేక్షకుల్లోకి తీసుకొచ్చే ప్లాన్ చేస్తున్నారు. వీలైనంత వరకూ అన్ని పరిశ్రమల్లోకి సినిమాని బలంగా తీసుకెళ్లాలని..అయా చోట్ల ఈవెంట్లు నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారుట.' కల్కి' తర్వాతే 'సలార్ -2' రిలీజ్ అవుతుంది కాబట్టి ప్రశాంత్ నీల్ తగు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.

# కలర్ఫుల్ డ్రెస్‌లో అరియానా గ్లామర్ బ్లాస్ట్ ట్రెండీ




సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటున్న అరియానా గ్లోరీ ఎప్పటికప్పుడు తన న్యూ లుక్స్ తో ఆకట్టుకుంటోంది. స్టన్నింగ్ అవుట్ ఫిట్లలో ఫొటోషూట్లు చేస్తూ తన ఫాలోవర్స్ ను మరింతగా పెంచుకుంటోంది. బ్యాక్ టు బ్యాక్ గ్లామర్ ఫొటోలను పంచుకుంటూ నెటిజన్లను తనవైపు తిప్పుకుంటోంది. క్రేజీ ఫొటోస్టిల్స్ తో మతులు పోగొడుతోంది. కిర్రాక్ లుక్స్ తో కుర్రాళ్లను మంత్రముగ్ధులను చేస్తోంది. తాజాగా మరిన్ని ఫొటోలను ఫ్యాన్స్ కోసం షేర్ చేసింది. ఇటీవలే అరియానా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్



లో రచ్చరచ్చ చేసిన విషయం తెలిసిందే. ఓ ఈవెంట్ లో పాల్గొన్న అరియానా తన స్పెషల్ పెర్ఫామెన్స్ తోనూ ఆకట్టుకుంది. సింగర్ రోల్ రైడాతో కూడా ఓ డాన్స్ పెర్ఫామ్ చేసింది. ఆ సమయంలో అట్రాక్టివ్ లుక్ తో అదరహో అనిపించింది. ఎప్పుడూ ఏదో ఒక హాలీడే ట్రిప్ కు వెళ్తూ ఉండే ఈ బ్యూటీ.. తాజాగా దుబాయ్‌లో ల్యాండ్ అయ్యింది. ఇటీవలే దుబాయిలో ఫేమస్ అయిన స్కైడైవింగ్ చేసిన చేసిన అమ్మడు.. మరోసారి అక్కడే షికారు చేస్తోంది. ట్రిప్ లో ఫస్ట్ డే అంటూ ట్యాగ్ ఇచ్చి పిక్స్ షేర్ చేసింది. సింగిల్ పీస్ డిజైనర్ డ్రెస్ లో అందాలు ఆరోబోసింది. అమ్మాయిలకు ఎంతో నచ్చే పింక్ కలర్ డ్రెస్ లో లుక్స్ తో అదరగొట్టింది. ట్రెండీ హెయిర్ స్టైల్ తో కూడా ఆకట్టుకుంది. స్టన్నింగ్ లుక్ లో అరియానా చేసిన ఫొటోషూట్ కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. అరియానా కొత్త ఫొటోలపై లైకుల వర్షం కురిపిస్తూ ఫ్యాన్స్ వైరల్ చేస్తున్నారు. అమ్మడు గ్లామర్ ఫీస్ట్ కు కామెంట్లతో పొగుడుతూ ఆకాశానికి ఎత్తుతున్నారు. యంగ్ బ్యూటీని మరింతగా ఎంకరేజ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పిక్స్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ముద్దుగుమ్మ పిక్స్ చూపుతిప్పుకోనివ్వడం లేదని కామెంట్లు పెడుతున్నారు. బిగ్ బాస్ సీజన్ 4తో క్రేజ్ సంపాదించుకున్న అరియానా.. ఆ తర్వాత కొంతకాలం పాటు మూవీ ఇంటర్వ్యూలను చేసింది. అంతే కాకుండా బిగ్ బాస్ బజ్ లో కూడా తనే యాంకర్ గా వ్యవహరించింది.

# స్టార్ హీరోకు జోడిగా అగ్ర దర్శకుడి కూతురు




సౌత్ ఇండియన్ స్టార్ డైరెక్టర్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న దర్శకుడు శంకర్. తండ్రి బాటలోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన నటిగా కెరియర్ ఎంచుకున్న అందాల భామ అదితీ శంకర్. ఈ బ్యూటీ ఇప్పటికే కోలీవుడ్ అడుగుపెట్టి రెండు సినిమాలు చేసేసింది. కార్తీకి జోడీగా వీరుమన్ సినిమాతో అదితీ శంకర్ హీరోయిన్ గా తెరంగేట్రం చేసింది. ఆ తరువాత శివకార్తికేయన్ కి జోడీగా మావీరన్ మూవీలో నటించింది. ఈ రెండు సినిమాలు పర్వాలేదనే టాక్ సొంతం చేసుకున్నాయి. నటిగా కూడా ఆమెకి మంచి పేరు తీసుకొచ్చాయి. విష్ణువర్ధన్ దర్శకత్వంలో మూడో సినిమాకి ఒకే చ చెప్పింది. అలాగే మరో ప్రాజెక్ట్ కూడా చేతిలో ఉంది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఏకంగా సూర్యకి జోడీగా సూపర్ ఛాన్స్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకోవడం విశేషం.

# హాయ్ నాన్న సినిమా చూసిన జాన్వి



దేవర' తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోన్న అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్ తాజాగా.. తన ఇన్‌స్టా వేదికగా 'హాయ్ నాన్న' సినిమాపై స్పందించింది. రీసెంట్‌గా 'హాయ్ నాన్న' చిత్రం ఓటీటీలో విడుదల కాగా,ఈ సినిమాని చూసిన జాన్వీ కపూర్.. ఇన్‌స్టా వేదికగా సినిమాపై పొగడ్తల వర్షం కురిపించింది. మరీ ముఖ్యంగా మృణాల్ ఠాకూర్ నటనకు ప్రేమలో పడిపోయా నంటూ ఆమె చెప్పు కొచ్చింది. అలాగే దర్శకుడు, చిత్ర హీరో నేచురల్ స్టార్ నాని గురించి కూడా ఆమె గొప్పగా చెప్పు కొచ్చింది.నాని, మృణాల్ ఠాకూర్ ఉన్న పోస్టర్ షేర్ చేసిన జాన్వీ కపూర్.. మృణాల్ నీ నటనకు ప్రేమలో పడిపోయా. మొదటి ప్రయత్నంలోనే మనసుని హత్తుకునే చిత్రాన్ని రూపొందించిన శౌర్యువ్‌కు కృతజ్ఞతలు. నాని.. ఎప్పటిలాగే చాలా గొప్పగా నటించారని, తన ఇన్‌స్టా స్టోరీస్‌లో చెప్పుకొచ్చింది. జాన్వీ కపూర్ చేసిన ఈ పోస్ట్‌పై చిత్ర నిర్మాణ సంస్థ వైరా ఎంటర్‌టైన్‌మెంట్ స్పందిస్తూ... 'మీ ప్రశంసలు మాకెంతో విలువైనవి' అని సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం జాన్వీ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న' మ్యాజికల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయమయ్యారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించగా, బేబీ కియారా ఖన్నా మరో కీలక పాత్రలో కనిపించింది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మించారు. డిసెంబర్ 7న గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించింది. రీసెంట్‌గానే ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో విడుదలై.. అక్కడ కూడా మంచి అదరణను చూరగొంటోంది.

# విజువల్ వండర్‌గా హను-మాన్




క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. తేజ సజ్జా హీరోగా నటించిన ఈ మాగ్నమ్ ఓపస్ చిత్రం.. టీజర్, పాటలు, ట్రైలర్‌కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో గ్లోబల్ లెవల్‌లో క్రేజ్ సంపాదించుకుంది. హను-మాన్ సంక్రాంతి కానుకగా 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. సినిమా విడుదలకు ఒక రోజు ముందే ప్రీమియర్ షోలు ప్రకటించగా.. టికెట్లు అన్నీ హాట్ కేక్‌లా అమ్ముడైపోయాయి. దీంతో సినిమా కోసం ప్రేక్షకులు ఎంతగా వేచి చూస్తున్నారనేది అర్థమవుతోంది. తాజాగా ఈ సినిమాను చూసిన బాలీవుడ్ క్రిటిక్ తన రివ్యూని ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. సినిమాలో ఏమేం బాగున్నాయో వివరంగా చెబుతూ.. 'హను-మాన్'కు 3.5 రేటింగ్ కూడా ఇచ్చారు. ప్రశాంత్ వర్మ ఒక సాలిడ్ ఎంటర్‌టైనర్‌ని ప్రేక్షకులకి అందించాడు. హనుమాన్ సినిమా చాలా బాగుంది. ఇందులో డ్రామా, ఎమోషన్స్, విఎఫ్ఎక్స్, పురాణాలకు సంబంధించిన విషయాలతో ప్రశాంత్ వర్మ ఈ సినిమాని మలిచాడు. గూజ్‌బంప్స్ తెప్పించే సీన్లు, అదిరిపోయే క్లైమాక్స్.. ఈ సినిమాకు ప్రధాన బలం. నేను ఈ సినిమాను ప్రేక్షకులకు రికమెండ్ చేస్తున్నాను. ఆర్టిస్టుల విషయానికి వస్తే.. ఇందులో నటించిన నటీనటులందరూ అసాధారణమైన నటనను కనబరిచారు. తేజ సజ్జా తన పాత్రకు న్యాయం చేశాడు. వరలక్ష్మీ శరత్ కుమార్ తన మార్క్‌ని ప్రదర్శించింది. వినయ్ రాయ్ చాలా భయంకరంగా కనిపించాడు. సముద్రఖని తన సూపర్ ఫామ్‌ని కొనసాగించాడు. వెన్నెల కిశోర్ చాలా బాగా చేశాడు. డబ్బింగ్ కూడా పర్ఫెక్ట్‌గా కుదిరింది.

# థియేటర్లలో గుటూరు కారం సందడి

## మేకింగ్ వీడియోను వదిలిన చిత్రబృందం

ప్రపంచవ్యాప్తంగా సందడి చేయబోతున్న సూపర్ స్టార్ మహేష్ బాబు 'గుంటూరు కారం' సినిమా నుండి మేకర్స్ మేకింగ్ వీడియోని వదిలారు. శుక్రవారం వడుదల కానున్న చిత్రం కోసం అభిమానులు సందడి చేస్తున్నారు. వీడియో చూస్తుంటే హిట్టు కళ కొట్టిచ్చినట్లు కనబడుతోంది. ఇందులో ఆర్టిస్టలందరినీ చూపించారు. దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మేకింగ్ స్టైల్‌ని తెలిపేలా ఉన్న ఈ మేకింగ్ వీడియోలో.. సూపర్ స్టార్ మహేష్ బాబు స్వాగ్ చూసి.. సలామ్ చేయాల్సిందే అనేలా ఫ్యాన్స్‌కి ట్రీట్ ఇచ్చారు. ఫైట్స్, కామెడీ సీన్లు.. ఇలా అది, ఇది అని కాకుండా.. అన్నిరకాలుగా ప్రేక్షకులను అలరించే కంటెంట్ ఇందులో ఉన్నట్లుగా ఈ మేకింగ్ వీడియో చూస్తుంటే తెలుస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. క్లాస్, మాస్, ఫ్యామిలీ లేదా యూత్ అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించగల, అన్ని వర్గాలలో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న అరుదైన స్టార్లలో సూపర్ స్టార్ మహేష్ బాబు ఒకరు. అలాగే మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ క్లీన్ ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్లను అందిస్తూ, మాస్ ప్రేక్షకుల నుండి కూడా అదేస్థాయిలో ప్రశంసలు పొంది ఎంతో ఖ్యాతిని సంపాదించారు. వీరిద్దరూ కలిసి ఇప్పటి వరకు చేసిన 'అతడు, ఖలేజా' కల్ట్ క్లాసిక్‌లుగా నిలిచాయి. ఇప్పుడు 14 సంవత్సరాల విరామం తర్వాత మళ్లీ ఈ కాంబినేషన్‌లో సినిమా అనగానే అంచనాలు మామూలుగా లేవు. గుంటూరుకు చెందిన రమణగా మహేష్ బాబు తన కోసం రాసిన మాస్ పాత్రలో తనదైన శైలిలో ఒదిగిపోయారు. అయన పాత్ర తీరుని తెలుపుతూ విడుదల చేసిన గ్లింప్స్.. అలాగే టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే విశేషంగా ఆకట్టుకుని సినిమాపై ఎక్కడాలేని అంచనాలను పెంచేశాయి. ఈసారి మహేష్ బాబు సరికొత్తగా కనిపిస్తున్నారు. అయన చెప్పే డైలాగ్స్, అయన యాటిట్యూడ్, అయన ఎనర్జీ అన్నీ కూడా ఇటీవలి కాలంలో అయన చేస్తున్న చిత్రాలకు భిన్నంగా సరికొత్తగా ఉన్నాయి. దాదాపుగా మహేష్ శైలి అయన తండ్రి సూపర్ స్టార్ కృష్ణ స్నేహపూర్వక శైలిని, మాస్ పాత్రలలో బాడీ లాంగ్వేజ్‌ని గుర్తు చేస్తుంది. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి ఓ కీలక పాత్రలో కనిపించనుంది. రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, జగపతిబాబు, జయరామ్ వంటి వారు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక

శుక్రవారం 12-01-2024

# అయోధ్యను దర్శించుకునేలా చర్యలు




## ప్రత్యేక రైళ్లను నడపనున్న రైల్వేశాఖ

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు అయోధ్య పట్టణానికి పోటెత్తనున్నారు. యూపీ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలకూ సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన భక్తులు రైలు మార్గంలో అయోధ్యకు చేరేందుకు వీలుగా రైల్వే సర్వీసులను భారీగా పెంచాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. రామ మందిరం తెరుచున్న తరవాత 100 రోజుల పాటు దేశంలోని పలు చోట్ల నుంచి 1000 రైళ్లు ప్రత్యేకంగా నడపనున్నట్టు వెల్లడించింది. జనవరి 19వ తేదీ నుంచి ఆ ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి మూడు రోజుల ముందు నుంచే ఈ రైళ్లను అందుబాటులోకి తీసుకురావడం వల్ల భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అయోధ్యకు చేరుకునే అవకాశముంటుందని అధికారులు భావిస్తున్నారు. మరోవైపు, భక్తుల రద్దీ దృష్టిలో పెట్టుకుని అయోధ్యలోని రైల్వే స్టేషన్‌లో అధునికీకరణ పనులు చేపడుతున్నారు. రోజుకు 50 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేలా సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 15 నాటికి అయోధ్య స్టేషన్ పనులు పూర్తి కానున్నాయి. జనవరి 23వ తేదీ నుంచి రామ మందిరాన్ని భక్తులు దర్శించుకోవచ్చు. తెలుగు రాష్ట్రాలప్రజలు సైతం అయోధ్య రాముడిని దర్శించుకునేలా రైలు సౌకర్యం ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా రెండు రైళ్లు అయోధ్యకు చేరుకుంటాయి. యశ్వంతపుర నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే రైలు (15024) కాచిగూడ మీదుగా అయోధ్యకు వెళ్తుంది. ప్రతి శుక్రవారం ఉదయం 10.50 నిమిషాలకు గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ (15024) కాచిగూడలో బయల్దేరుతుంది. అలాగే తెలుగు రాష్ట్రాల్లో ధర్మవరం, అనంతపురం, కర్నూలు సిటీ, మహబూబ్ నగర్, కాచికూడా, ఖాజీపేట, సిర్పూర్ కాగజ్ నగర్ స్టేషన్లలో ఆగుంది. 1690 కిలోమీటర్లు ప్రయాణించి శనివారం సాయంత్రం 4.30కు అయోధ్య చేరుకుంటుంది. అలాగే తమిళనాడు లోని రామేశ్వరం నుంచి విజయవాడ మీదుగా శ్రద్ధ సేతు ఎక్స్‌ప్రెస్ (22613) అయోధ్యకు వెళ్తుంది. ఈ రైలు విజయవాడలో ప్రతి సోమవారం రాత్రి 8.10 గంటలకు బయల్దేరి 1813 కిలోమీటర్లు ప్రయాణించి బుధవారం తెల్లవారుజామున 4.00 అయోధ్య జంక్షన్‌కు చేరుకుంటుంది. గూడూరు, విజయవాడ, వరంగల్ స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. ఢిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరు, పుణెళి, కోల్‌కత్తా, నాగ్‌పూర్, లక్నో, జమ్ము నుంచి ఈ రైళ్లను అందుబాటులోకి తీసుకురానుంది రైల్వే. దీంతోపాటు, కొన్ని రైళ్లను ప్రత్యేకంగా భక్తుల కోసం రిజర్వ్ చేసి ఛార్టర్డ్ సర్వీసులు అందించనున్నట్లు సమాచారం. ఇక, ఈ రైళ్లలో ప్రయాణించే భక్తులకు ఆహారం అందించేందుకు ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# స్ఫూర్తిదాయకం వడ్డే ఓబన్న జీవితం

## అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ



పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి : మహనీయులు వడ్డే ఓబన్న జీవితం మనకు స్ఫూర్తిదాయకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 217వ జయంతి వేడుకలలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం అదనపు కలెక్టర్లు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా వడ్డే ఓబన్న నిర్వహించిన పాత్ర, ఆయన జీవిత చరిత్రను జిల్లా వెనుకబడి తరగతుల అధికారి చదివి వినిపించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ తొలితర స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆయన అందించిన స్ఫూర్తిని మనమందరం స్మరించుకోవాలని తెలిపారు. అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, వారి జీవితం మనందరికీ ఆదర్శమని వారి విలువలు సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం మనమంతా కృషి చేయాలని తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని మహనీయులు చేసిన గొప్ప పనులను స్మరించుకోవడం వల్ల వారు అందించిన స్ఫూర్తి, విలువలు మనకు తెలుస్తాయని ఆయన పిలుపునిచ్చారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందని స్వార్థ ప్రయోజనాలతో బ్రతికే సమాజంలో అనాటి కాలంలోనే ఆయన నిస్వార్థంగా మంచి విలువలను పాటిస్తూ దేశం కోసం పోరాటం చేశారని అన్నారు. వడ్డే ఓబన్న నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం చేస్తూ గడిపారని వారు చేసిన సేవలను మనం గుర్తు చేసుకుంటూ వారు అందించిన విలువలు పాటించాలని మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవడం వల్ల వారు అందించే విలువలు మనందరికీ మెరుగైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి జే.రంగారెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్ వడ్డెర సంఘం జిల్లా వైస్ చైర్మన్ కుంట పోశెట్టి జిల్లా కార్యదర్శి వోళ్ళపు బాలకృష్ణ పట్టణ ప్రెసిడెంట్ కొట్టే సమ్మయ్య ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు, వివిధ బి.సి సంఘ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలి

## ప్రభుత్వ విప్ అడ్లూరి



జగిత్యాల యదార్థవాది ప్రతినిధి: స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని భావితరాల వారికి ఆయన పోరాట ప్రతిమలు తెలియజేయాలని ధర్మపురి శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం వడ్డే ఓబన్న 217 వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వడ్డే ఓబన్న జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మొట్టమొదటి సారిగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 1807 జనవరి 11 న కర్నూల్ లో జన్మించిన ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని 10 వేల మందితో సైన్యం ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ సైన్యంతో పోరాడిన మహోన్నత వ్యక్తి అని అభివర్ణించారు. ఒడ్డెర కులస్తులకోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని రాష్ట్రంలో నివసిస్తున్న ఒడ్డెర కులస్తుల కష్ట సుఖాలు పరిశీలించి వారి కుటుంబాలకు ప్రభుత్వం ద్వార సహకారం అందజేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఒడ్డెర కుటుంబాల్లోని భార్యాభర్తలు కష్టపడి జీవితం సాగించేవారని ఒడ్డేరాలను ఎస్టి జాబితాలో చేర్పించడానికి ముఖ్యమంత్రి దృష్టికి తిసుకువస్తానని తెలిపారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఆరుగ్యారంటీల పథకం అమలుకు చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. పేదల సంక్షేమం జిల్లా సమగ్రాభివృద్ధికి కలసికట్టుగా కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో చరిత్ర సృష్టించిన ఓబన్న చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని స్వేచ్ఛ సమానత్వం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి అని అభివర్ణించారు. జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని గొప్పవారిని స్మరించుకొని స్ఫూర్తిగా తీసుకోవాలని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి బంధు పథకాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు. అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ మహోన్నతులు స్వాతంత్ర్య సమరయోధులు జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించుకోవడం జరుగుతున్నదని వడ్డెర ఓబన్న జయంతి వేడుకను మొట్ట మొదటి సారిగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. వడ్డేరులు కష్టపడేతత్వం ఉందని వారు స్వతంత్ర జీవులని ఓర్పు ఎక్కువగా ఉంటుందని అనాటి ఉద్యమకారుల చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ఒడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలయ్య మాట్లాడుతూ కర్నూల్ జిల్లాలో పుటిన ఓబన్న ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొని సైన్యాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని శిస్తుల వసూళ్లకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అని అన్నారు. భవన నిర్మాణాలకు అవసరమైన రాయి కొట్టడం ఒడ్డెర కులస్తుల జీవనోపాధి కష్టార్జితంతోనే జీవనం సాగిస్తారని అన్నారు. కార్యక్రమంలో బి.సి. సంక్షేమ అధికారి సాయిబాబా మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ బి.సి. ఒడ్డెర కుల సంఘాల నాయకులు కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మరో పారాటానికి సిద్ధం కావాలి: గుర్రాల శ్రీనివాస్



సిద్దిపేట యదార్థవాది ప్రతినిధి: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (మాదిగ దండోరా) రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న నాయకత్వంలో మరో పారాటానికి సిద్ధం కావాలని జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ పిలుపు నిచ్చారు. సిద్దిపేట జిల్లా కమిటి ఎన్నికల సమావేశం గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ అధ్వర్యంలో సిద్దిపేట జిల్లా అద్యక్ష కార్యవర్గాని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ సాధించే వరకు డప్పు చెప్పు పెన్షన్ మాదిగ పారిశుద్య కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మాదిగలని యుద్ధానికి సిద్దం చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో చైతన్యం చేసత్తూ ముందుకు వెళ్ళాలనిపిలుపు నిచ్చారు. ఎస్సి వర్గీకరణ పార్లమెంట్లో బిల్లు పెట్టడమా? రాష్ట్రాలకు అధికారాలు ఇవ్వడమా ప్రధాని మంత్రి నరేంద్ర మోడి తెల్చాలని డిమాండ్ చేశారు. సిద్ధిపేట జిల్లాలలో మాదిగల సమగ్ర అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా సంఘం పని చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు రెండు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 3 లోక్ సభ స్థానాలు ఒక ర్యాసభ సీటు ఇవ్వాలని ఎమ్మెల్సీ నామినేట్ పోస్టులు పదవులు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ నగరంలో మాదిగల భవవానికి ఒక ఎకరం స్థలం కేటాయించి కోటి రూపాయల బడ్జెట్ విడుదల చేయలని కోరారు. మాదిగలకుప్రత్యేక కార్పొరేషన్ కు ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల రూపాయలు మంజూరు చేసి మాదిగలకు న్యాయం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్చి ముత్యాల భూపాల్‌సిద్దని రాజమల్లయ్య మాదిగ రాష్ట్ర కార్యదర్శి బొంబాయి వెంకట్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తూర్పుంటి రాజేష్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మంగని శ్రీనివాసు రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా అద్యక్షులు లింగాల కృష్ణ మాదిగ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బయ్యారం రాజు దండోరా రాష్ట్ర సీనియర్ నాయకులు గుండి సంజీవులు సాయిలు దండు నర్సింలు రమేష్ కాసర్ల నర్సింలు లింగాల స్వామి కనకరాజు కర్ణకర్ మహేష్ స్వామి నర్సింలు కొమ్ము చిన్న రాజమ్మ సామణలు ఎడ్ల ప్రశాంత్ కొంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు అంత ఈజీ కాదు..



న్యూఢిల్లీ,: కాంగ్రెస్ పార్టీలో వైఎస్ షర్మిల చేరిపోయారు. అమె ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. దీంతో ఇప్పుడు వైఎస్ షర్మిలకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లో ఎలాంటి బాధ్యతలను అప్పగిస్తారన్న చర్చ మొదలయింది. ఈరోజు, రేపట్లో ఏఐసీసీ నుంచి ప్రకటన వెలువడే అవకాశాలున్నాయని ఢిల్లీ కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. అయితే అమెకు ఏ బాధ్యతలను అప్పగించాలన్న దానిపై సీనియర్ నేతల నుంచి ఇప్పటికే ఏఐసీసీ అభిప్రాయాలను సేకరించిందని చెబుతున్నారు. వారి అభిప్రాయం మేరకు వైఎస్ షర్మిలకు ఏపీ కాంగ్రెస్ లో ముఖ్యమైన పదవిని కట్టబెట్టే అవకాశాలున్నాయని తెలిసింది. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కనుమరుగైపోయింది. నేతలు, క్యాడర్ కూడా జగన్ వెంట వెళ్లిపోయారు. అరకొర నేతలు మాత్రమే మిగిలారు. క్యాడర్ కూడా పెద్దగా లేదు. మళ్లీ మొదటి నుంచి పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు కనీసం డిపాజిట్లు కూడా రాలేదంటే దాని పరిస్థితిని వేరే చెప్పనక్కర లేదు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు కూడా హస్తం గుర్తువైపు చూడటం లేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకోవడానికే పదేళ్ల నుంచి కార్యకర్తలు భయపడే పరిస్థితి ఉందంటే అతిశయోక్తి కాదు. అలాంటి పరిస్థితుల్లో పదేళ్లలో ముగ్గురు పీసీసీ చీఫ్ లను మార్చింది. తొలుత రఘువీరారారెడ్డిని బీసీ సామాజికవర్గం కోటాలో నియమించింది. తర్వాత ఎస్సీ సామాజికవర్గం కోటాలో సాకే శైలజానాథ్ ను కాంగ్రెస్ అధ్యక్షుడిగా చేసింది. అయినా ఏం లాభం లేదు. ఒక్క ఓటు కూడా పెరగలేదు. ఒక్కరూ శాసనసభలో అడుగుపెట్టలేకపోయారు. ఈపరిస్థితుల్లో కొంత కాలం క్రితం గిడుగు రుద్రరాజును అధినాయకత్వం పీసీసీ చీఫ్ గా నియమించినా పార్టీ లో పురోగతి లేదు. ఇవన్నీ గమనించిన అధినాయకత్వం మరో ప్రయోగానికి సిద్ధమవుతుంది. ఏమీ లేని చోట ఎంతో కొంత సాధించడమే గొప్ప అని పార్టీ హైకమాండ్ కూడా భావిస్తున్నట్లుంది. అందుకే వైఎస్ షర్మిలకు పీసీ?సీ పగ్గాలు ఇవ్వడానికే డిసైడ్ అయినట్లు తెలిసింది. తొలుత స్టార్ క్యాంపెయినర్ గా బాధ్యతలు ఇవ్వాలనుకున్నా, ప్రచారంలో తన సోదరుడిపై విమర్శలు చేయడంపై పార్టీకి కూడా కొన్ని అనుమానాలున్నాయి. స్థానిక సమస్యలను ప్రస్తావించి వెళ్లిపోతే తామేమీ చేయలేరు. అందుకే షర్మిలమ్మను ఫిక్స్ చేయాలని పార్టీ హైకమాండ్ భావిస్తుంది. అందుకోసం పీసీసీ చీఫ్ బాధ్యతలను అప్పగిస్తే నేతలను పార్టీలోకి తెచ్చే పని నుంచి ప్రచారం వరకూ షర్మిల కాంగ్రెస్ కు ఉపయోగపడుతుందని లెక్కలు వేసుకుంటున్నారు. ఈరోజు, రేపట్లో ఏఐసీసీ నుంచి అధికారికంగా ప్రకటించే అవకాశాలున్నాయని తెలిసింది

# స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ఖ్యాతి చిరస్మరణీయం

**-జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత, కలెక్టర్ సంతోష్**

**-వడ్డె ఓబన్నకు నివాళులర్పించిన జెడ్పీ చైర్‌పర్సన్, జిల్లా కలెక్టర్**



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, : స్వాతంత్ర్య పోరాటంలో దేశం కోసం పోరాడిన వీరులలో వడ్డె ఓబన్న ఖ్యాతి చిరస్మరణీయం అని జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ సరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐ.డి.ఓ.సి కార్యాలయ అవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన వడ్డె ఓబన్న 217వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ జెడ్పీ చైర్ పర్సన్ సరితతో కలిసి వడ్డె ఓబన్న చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ సరిత మాట్లాడుతూ బహుజనులందరు వడ్డె ఓబన్నను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. నల్లమల ప్రాంతం చుట్టూ బ్రిటీష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో వడ్డెరలు, బోయలు, చెంచులు తదితర క్రూరమైన సంచార జాతులకు నాయకత్వం వహించిన అధిపతిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా వడ్డె ఓబన్న చరిత్రలో నిలిచిపోయారన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ… స్వాతంత్ర పోరాటంలో రేనాటి ప్రాంతంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి అంగరక్షకుడుగా, సైన్యాధ్యక్షుడుగా ఓబన్న వీరోచిత పోరాటం చేశాడని, ఆయన సేవలు ఎనలేనివని అన్నారు. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ నుంచి తన యజమాని, కుటుంబాన్ని రక్షించడంలో వడ్డే ఓబన్న పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోయిందన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న వంటి వీరుల సాహసగాథలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటి యువత అనాటి మహనీయుల దేశభక్తి గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, జెడ్పీ సీఈఓ కాంతమ్మ, బిసి సంక్షేమ శాఖ అధికారి శ్వేతప్రియదర్శిని, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పట్టణంగా హుస్నాబాద్




హుస్నాబాద్ యదార్థవాది ప్రతినిధి: హుస్నాబాద్ మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షన్ -2023 లో భాగంగా భారతదేశంలోని అన్ని పట్టణాలతో పోటీ పడగా దక్షిణ భారతదేశంలోని పదిహేను వేల నుండి ఇరువైఅయిదు వేల లోపు జనాభా గల పట్టణాల్లో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ "స్వచ్ఛ పట్టణం" 3 వ స్థానం ఎంపిక కావడం పట్ల రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షన్ లో మూడోసారి ఎంపిక కావడం గమనర్హం అని మంత్రి కొనియాడారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో స్వచ్ఛ పట్టణంగా ఎంపిక కావడంలో భాగస్వామ్యం అయిన మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కో అప్షన్ సభ్యులు అధికారులను మంత్రి అభినందిస్తూ భవిష్యత్ లో హుస్నాబాద్ మున్సిపాలిటీ మరెన్నో అవార్డులు సాధించాలని రాష్ట్రస్థాయిలో పేరు రావాలని అకాంక్షించారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.1-3-183/40/46/29, GHANDHI NAGHAR, HYDERABAD-500080 TELANGANA STATE. CELL:8500765666, 9491330519.